# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

ఆదివారం, నవంబర్ 12, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD







# ఎస్సీ వర్గీకరణకు త్వరలో కమిటీ



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ మద్దతు ఇస్తాం. త్వరలోనే మాదిగల ఆకాంక్షను తీర్చేందుకు కృషి చేస్తాం. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తాం. తెలంగాణలో దళితులకు తీరని అన్యాయం జరిగింది. కేసీఆర్ అధికారం చేపట్టిన మొదటిరోజే దళిత సీఎం హామీని తొక్కేసి.. వారి కుర్చీని కబ్జా చేశారు. దళితబంధు పేరిట పార్టీ నేతల అనుచరులకు వేలకోట్లు పంచారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఎన్నోరకాలుగా అవమానపర్చింది. ప్రధాని మోదీ

## కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తాం

మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని హామీ

ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుంది

ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది

న్యాయపరమైన చిక్కులు అధిగమించేందుకు చర్యలు చేపడతాం

దళితులకు ఇవ్వాల్సిన సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు

అధికారంలోకి వచ్చిన తొలిరోజునే హామీని తొక్కేశారు

దళితబంధు నిధులను పార్టీ నేతల అనుచరులకు పంచిపెట్టారు

2





## రాబందుల కాలం పోయి.. రైతుబంధు రాజ్యం

కరెంటు కావాలా.. కాంగ్రెస్ కావాలా: కేటీఆర్

3 గంటల కరెంటు చాలంటున్న రేవంత్‌ను ప్రశ్నించాలి

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు రన్నింగ్ ప్రాజెక్టులు అయ్యాయి

ధరణితో రైతుల భూములకు రక్షణ కవచం ఏర్పాటు చేశాం

కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉదయించకుండానే అస్తమించింది

2



## ఈసారి బైబై కేసీఆర్‌కు.. అధికారం కాంగ్రెస్‌కు..

రామగుండం, ధర్మపురి, బెల్లంపల్లి విజయభేరి సభల్లో రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్‌వన్నీ మతిలేని విమర్శలే..

గెలిచే పరిస్థితి లేకనే సింగరేణి ఎన్నికలు వాయిదా

కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అందువల్లే మేడిగడ్డ కుంగింది..

ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ

2



## చంద్రమోహన్ ఇక లేరు

కన్నుమూసిన సినీ 'ఆల్‌రౌండర్'

కొన్నాళ్లుగా గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు చికిత్స

పరిస్థితి విషమించడంతో అపోలో ఆస్పత్రిలో తుదిశ్వాస

900కుపైగా సినిమాల్లో నటన.. తొలి చిత్రానికే నంది అవార్డు

తొలి తరం హీరో నుంచి నేటి తండ్రి క్యారెక్టర్ దాకా విభిన్నమైన పాత్రలు

పార్థివదేహం వద్ద నివాళులు అర్పించిన ప్రముఖులు

రేపు మధ్యాహ్నం అంత్యక్రియలు

- మిగతా 2వ పేజీలో

## కేసీఆర్‌కు రెండుచోట్లా ఓటమి తథ్యం

కేటీఆర్‌కు కూడా బీజేపీ చేతిలోనే పరాభవం: కిషన్‌రెడ్డి జోస్యం

బీజేపీలో చేరిన ప్రేమ్‌సింగ్ రాథోడ్



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి రెండు నియోజక వర్గాల్లోనూ సీఎం కేసీఆర్‌కు ఓటమి తప్పదని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కూడా ఓడిపోతారన్నారు. బీజేపీ అభ్యర్థుల చేతుల్లోనే వారికి పరాభవం వస్తుందని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో బీజేపీకి ఇన్ని సీట్లు, అన్ని సీట్లు అని కేటీఆర్ చెబుతున్నారని, ఆయన చెబుతున్న దానికి పూర్తి విరుద్ధంగా పరిస్థితులున్నా యన్నారు. శనివారం కిషన్‌రెడ్డి, రాజాసింగ్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, సుదర్శన్ సింగ్ రాథోడ్, విద్యావేత్త బాలాజీ నాయక్, బీఆర్ఎస్ నాయకులు జబ్బార్ నాయక్, శ్రీరాములు తదితరులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతల అక్రమ సంపాదనను కక్కిస్తామన్నారు. తెలంగాణలో అవినీతి, మాఫియా, కుటుంబపాలనతో కూడిన చీకట్లను తరిమి.. బీజేపీని అధికారంలోకి తేవడం ద్వారా డిసెంబర్ 3న నిజమైన దీపావళి రావాలని కోరుకుంటున్నామన్నారు.

## గజ్వేల్‌లో 145 .. కామారెడ్డిలో 92

సీఎం కేసీఆర్ పోటీచేసే స్థానాల్లో పోటెత్తిన నామినేషన్లు

మొత్తం 119 స్థానాల్లో 4,798 మంది నామినేషన్

**హైదరాబాద్:** ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసిపోగా, రాష్ట్రంలోని మొత్తం 119 శాసనసభ నియోజకవర్గాల్లో 4,798 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. మొత్తం 5,716 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీ చేస్తుండగా, గజ్వేల్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 145 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. కామారెడ్డిలో సైతం 92 మంది నామినేషన్ వేయడం గమనార్హం. మేడ్చల్ నియోజకవర్గంలో 116 మంది, ఎల్బీనగర్ నుంచి 77 మంది, మునుగోడు నుంచి 74 మంది, సూర్యాపేట నుంచి 68 మంది, మిర్యాలగూడ నుంచి 67 మంది, నల్లగొండ నుంచి 64 మంది, సిద్దిపేట నుంచి 62 మంది, కోదాడ నుంచి 61 మంది నామినేషన్ వేశారు. అత్యల్పంగా నారాయణపేట్ స్థానం నుంచి

- మిగతా 2వ పేజీలో




వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, నవంబర్ 12, 2023

## గవర్నర్ తమిళిసై దీపావళి శుభాకాంక్షలు

**హైదరాబాద్:** దీ పావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలోని చెడులపై విజయం సాధించి, శాంతి, మతసామరస్యం, సోదరభావంతో కూడిన సమాజనిర్మాణానికి ఈ పండుగ స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో పండుగ సందర్భంగా స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేసి ఇక్కడి ఉత్పత్తిదారులకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నరకాసురులతో అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం కేసీఆర్ సూచన

**హైదరాబాద్:** 'మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలకు సూచించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూసంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యముందన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

**రేవంత్ దీపావళి శుభాకాంక్షలు**

దీపావళి పండుగను రాష్ట్ర ప్రజలు సుఖశాంతు లతో ఘనంగా జరుపుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేర కు ప్రజలకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయంగా దీపావ ళి పండుగను జరుపుకుంటామని, రాబోయే ఎన్నికలలో తెలంగాణకు పట్టిన చీకటి పోయి వెలుగులు రావడం ఖాయమని పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు సీఎం జగన్ దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి:** రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీపావళి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. దీపావళి అంటేనే కాంతి వెలుగు, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ అని సీఎం వైఎస్ జగన్ గుర్తు చేశారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగా లని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని.. ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరజిల్లాలన్నారు.

## గజ్వేల్‌లో 145 .. కామారెడ్డిలో 92

(మొదటి పేజీ తరువాయి)

13 మంది మాత్రమే నామినేషన్లు వేశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన నిర్వహించనుండగా, 15వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనుంది.

**పోస్టల్ బ్యాలెట్ కోసం 31,551 దరఖాస్తులు:** పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం భారీ సంఖ్యలో ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. దివ్యాంగులు, వయోజనులు, ఎన్నికలతో సంబంధం లేని అత్యవసర సేవల్లో ఉండే ఓటర్లు కలిపి మొత్తం 31,551 మంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా సిద్ధిపేట నుంచి 757 మంది, అత్యల్పంగా మక్తల్ నియోజకవర్గం నుంచి 5 మంది దరఖాస్తు చేసుకున్నారు. వయోజన, దివ్యాంగ ఓటర్లకు ఇంటి వద్దే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసేందుకు అవకాశం కల్పించనున్నారు.

**3.26 కోట్లకు పెరిగిన ఓటర్లు:** ఈ నెల 5న తుది ఓటర్ల జాబితాను ప్రకటించగా, ఆ తర్వాత వచ్చిన ఓటర్ల నమోదు దరఖాస్తులను పరిష్కరించి శుక్రవారం అనుబంధ ఓటర్ల జాబితాను ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3,26,18,205కి పెరిగింది. అందులో 1,62,98,418 మంది పురుషులు, 1,63,01,705 మంది మహిళలు, 2,676 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. తొలిసారిగా మహిళా ఓటర్ల సంఖ్య పురుష ఓటర్లకు మించిపోయింది. 15,406 మంది సర్వీసు ఓటర్లు, 2,944 మంది ఓవర్సీస్ ఓటర్లున్నారు. 2023 జనవరితో పోల్చితే తాజాగా రాష్ట్రంలో 8.75 శాతం మంది ఓటర్లు పెరిగారు. 80 ఏళ్లకు పైబడిన ఓటర్లు 44,371 మంది ఉండగా, వికలాంగ ఓటర్లు 506921 మంది ఉన్నారు. 18-19 ఏళ్ల యువ ఓటర్ల సంఖ్య 9,99,667 కాగా, మొత్తం ఓటర్లలో వీరి శాతం 3.06గా ఉంది.

## కాంగ్రెస్ పార్టీని బేరం పెట్టారు

### కాంగ్రెస్ పార్టీకి పాల్వాయి స్రవంతి రాజీనామా

### నేడు ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్‌లో చేరనున్న స్రవంతి




**నల్లగొండ/ పంజగుట్ట (హైదరాబాద్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కూతురు, ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ పార్టీని వీడారు. ఈ మేరకు శనివారం ఆమె సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి తన రాజీనామా లేఖను పంపించారు. తనపై ఉన్న ఒత్తిడి మేరకు బరువెక్కిన హృదయంతో కాంగ్రెస్ పార్టీని వీడాల్సి వచ్చిందని ఆ లేఖలో పేర్కొన్నారు. అనంతరం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ...పేదలు, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీని నిలువెత్తు బేరం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో కాకుండా డబ్బుతో నడుస్తుందన్నారు. ఇప్పుడు టికెట్లు అమ్ముకుంటున్న నాయకులు రేపు గాంధీభవన్‌ను కూడా అమ్మేస్తారని అందుకే ఇటువంటి పార్టీలో తాను కొనసాగలేనని చెప్పారు. పారాచూట్‌లకు స్థానంలేదన్న పార్టీలో 50 మంది పారాచూట్ అభ్యర్థులకు టికెట్లు కేటాయించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే కోమటిరెడ్డి బ్రదర్స్ అన్న రీతిలో వ్యవహరిస్తున్న వారితో ఇమడలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తానన్నారు. మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, కె.తారకరామారావు తన గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తామని ఇటీవల ఇచ్చిన హామీ మేరకు బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాగా, ఆదివారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో ఆమె బీఆర్ఎస్ కండువా కప్పుకోనున్నారు.

## తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవు: అసదుద్దీన్

**గోల్కొండ:** రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవ ని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హకీంపేట్ సాలార్ బ్రిడ్జి వద్ద జరిగిన ఎన్నికలసభలో ఆయన మాట్లాడారు. కాషాయజెండా ను అమలుపరుస్తూ దేశప్రజలను విడగొట్టేవిధంగా బీజేపీ పనిచేస్తోందని ఆరోపించారు. పార్టీలు వేరైనా భారతీయు లందరూ ఒక్కటేనన్న సిద్ధాంతాన్ని ప్రగాఢంగా నమ్ముతానన్నారు. అయితే బీజేపీ ఇందుకు విరుద్ధంగా మైనార్టీలను రెండో్రేణి పౌరులుగా చూస్తోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలు, దళితులపై దాడులు జరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం ప్రజలు కలిసిమెలిసి శాంతియుతవాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు త్వరలో కమిటీ





**హైదరాబాద్:** ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలనే మాదిగ ఉపకులాల కోరిక అత్యంత న్యాయమైనదని, వారి ఉద్యమానికి బీజేపీ పార్టీతోపాటు కేంద్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) చేస్తున్న ఉద్యమం సరైనదని, త్వరలో మాదిగల ఆకాంక్షను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉందని, ఈ క్రమంలో న్యాయపరమైన చిక్కులను అధిగమించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగలు, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతోందని, ఎస్సీ జాబితాలో ఉన్న కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ జరిగింది. ప్రధాని మోదీ ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ ఏర్పాటైంది. ఈ పదేళ్లలో బీఆర్ఎస్ దళితులకు తీరని అన్యాయం చేసింది. అధికారం చేపట్టిన మొదటిరోజే దళిత సీఎం హామీని తొక్కేశారు. దళితులకు ఇవ్వాల్సిన సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. దళితబంధు అంటూ వేలకోట్ల రూపాయలను తమ పార్టీ నేతల విధేయులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ పథకం కింద ఎలాంటి శాస్త్రీయత లేకుండా అర్హుల ఎంపిక చేపట్టడం విస్మయం కలిగించింది. దళితులకు మూడెకరాల భూమి పథకం జాడే లేదు. రైతులకు రుణమాఫీ చేస్తామన్న హామీ కూడా మోసపూరితమే. ప్రస్తుతం తెలంగాణ సంకట స్థితిలో ఉంది.

**దళితులను గౌరవించేది బీజేపీ ఒక్కటే..:** కాంగ్రెస్ పార్టీ దళితులను ఎన్నోరకాలుగా అవమానపర్చింది. అంబేద్కర్‌ను రెండుసార్లు ఎన్నికల్లో ఓడించింది. పాత పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. ఆయనకు భారతరత్న ఇవ్వలేదు. దళిత నేత బాబూ జగ్జీవన్‌రామ్‌ను కాంగ్రెస్ వేధించింది. బీజేపీ అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఫొటో పెట్టాం. భారతరత్న ఇచ్చాం. దళిత వ్యక్తి రాష్ట్రపతి కావడం కాంగ్రెస్‌కు ఇష్టం లేకున్నా రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేశాం. బిహార్ అసెంబ్లీలో దళితబిడ్డ జితన్‌రామ్ మాంఝీని కాంగ్రెస్ మద్దతుదారు నితీశ్‌కుమార్ అవమానించారు. దళితులు అంటే వారికి చిన్నచూపు. దళితులను గౌరవించే పార్టీ బీజేపీ మాత్రమే.

**ఆ పార్టీలు అవినీతిలో మునిగిపోయాయి:** ఢిల్లీలో స్నేహపూర్వక పార్టీలు ఆప్, కాంగ్రెస్. ఢిల్లీ లో అధికారంలో ఉన్న ఆప్‌తో బీఆర్ఎస్ జతగట్టి లిక్కర్ దందా చేస్తోంది. ఇవి దేశంలో లిక్కర్ మాఫి యాగా ఎదిగాయి. ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నేతలు లూటీ చేశారు. ఎన్నో రకాలుగా అవినీతికి పాల్పడ్డ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**పేదల అభివృద్ధే మా నినాదం:** పేదలు అభివృద్ధి చెందాలనేదే మా ప్రభుత్వ నినాదం. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలవారే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు. 13 లక్షల మంది దళిత విద్యార్థులకు రూ.వెయ్యి కోట్లు ఉపకార వేతనాలు అందించాం. రైతులకు అండగా ఉండేందుకు వరికి మద్దతు ధర పెంచాం. రబీ సీజన్‌లో తెలంగాణ నుంచి 20 లక్షల టన్నుల ఉప్పుడు (బాయిల్డ్) బియ్యం కొనేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం డిసెంబర్‌లో ముగియాల్సింది. దాన్ని మరో ఐదేళ్లపాటు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం.." అని ప్రధాని మోదీ తెలిపారు.

## రాబందుల కాలం పోయి.. రైతుబంధు రాజ్యం

**హైదరాబాద్:** ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్న తెలంగాణ రైతాంగాన్ని తిరిగి పదేళ్ల క్రితం నాటి అంధకారంలోకి నెట్టేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగం పట్ల పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన అవగాహన లేమి ని బయటపెట్టుకుంటూ వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని నిస్సిగ్గుగా చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ అంటే కరెంటు కోతలు.. బీఆర్ఎస్ అంటే పంట కోతలు అని అన్నారు. తెలంగాణలో రాబంధుల కాలం పోయి రైతుబంధు రాజ్యం వచ్చిందని, రైతుబంధు పథకాన్ని రాష్ట్రాల తో పాటు ప్రధాని మోదీ కూడా కాపీ కొట్టారన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం పార్టీ నేతలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 95 శాతం చిన్న, సన్నకారు రైతులు ఉన్నారని, వ్యవసాయంలో ఎన్ని హెచ్‌పీల సామర్థ్యం ఉన్న మోటార్లు వాడతారో కూడా రేవంత్‌కు అవగాహన లేదని దుయ్యబట్టారు. గతంలో రైతులకు క్రాప్ హాలిడేలు, పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. రైతులకు 24 గంటలపాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.వేయి కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణ సర్కారు మెడపై కత్తి పెట్టినా కేసీఆర్ తిరస్కరించారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేసిందని, కరెంటుపై కాంగ్రెస్ విధానమేంటో రాహుల్ గాంధీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ వద్దంటున్న కాంగ్రెస్ నేతలను ఊరి పొలిమేరల దాకా తరిమికొట్టాలని, రేవంత్ తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉదయించకుండానే అస్తమించిందన్నారు. కాంగ్రెస్ కావాలో.. కరెంటు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని చెప్పారు.

**ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టి...**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రతీ నీటి బొట్టును ఒడిసి పట్టి సాగు అవసరాలకు మళ్లించేందుకు తమ ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మించిందని కేటీఆర్ అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ రన్నింగ్ ప్రాజెక్టులు కావడంతో దేశం ఆశ్చర్యపోయే రీతిలో ధాన్యం పండించడంలో తెలంగాణ అగ్రస్థానానికి చేరిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతో 14 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారు. గతంలో 60లక్షల టన్నుల ధాన్యం పండే తెలంగాణలో ప్రస్తుతం మూడున్నర కోట్ల టన్నుల దిగుబడి వస్తోందన్నారు. గుంట భూమి ఉన్న రైతులకు కూడా తెలంగాణ ప్రభుత్వం రైతుబీమాను ఇస్తోందని, ఈ పథకం కోసం రూ.5,300 కోట్ల ప్రీమియం చెల్లించిందని చెప్పారు. రైతుల భూములకు రక్షణ కవచంలా ధరణి పోర్టల్ తెచ్చామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నేతలు పొన్నాల లక్ష్మయ్య, దాసోజు శ్రవణ్, ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి బైబై కేసీఆర్‌కు.. అధికారం కాంగ్రెస్‌కు

**పెద్దపల్లి/ ధర్మపురి/ మంచిర్యాల:** రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు బైబై చెప్పి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి సిద్ధమయ్యారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు కష్టాలు పడుతున్నారని, పదో తరగతి నుంచి పబ్లిక్ సర్వీస్ కమిషన్ దాకా ఏ పరీక్షలను కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి ఉందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కేవలం కేసీఆర్ కుటుంబం, చుట్టాలను ముఖ్యమంత్రులు, మంత్రులు చేసేందుకే ఉన్నారా? అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తామని, చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, జగిత్యాల జిల్లా ధర్మపురిలలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభల్లో ఆయన ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిందేమీ లేదు. రాష్ట్రం ఇస్తే ప్రజల జీవన విధానం మారుతుందని, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సోనియాగాంధీ భావించారు. కానీ కేసీఆర్ పాలనలో ఈ ఆశలకు పాతరేశారు.

**'మేడిగడ్డ'కుంగింది.. 'అన్నారం'పగిలింది:** లక్షన్నర కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నిరుపయోగం. ఇసుక కదిలిందని అధికారులు చెప్తున్నారు. బుద్ధి ఉన్నవారెవరైనా ఇసుక మీద ప్రాజెక్టు కడతారా? పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తగిలి కూలిపోయినట్టు ఉంది. రూ.35 వేల కోట్లతో కట్టాల్సిన ప్రాజెక్టును రూ.లక్షన్నర కోట్లకు పెంచారు. సీఎం కేసీఆర్‌కు ఆకలి ఎక్కువ. ఆలోచన తక్కువ. 60ఏళ్ల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు ఇప్పటికీ లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాయి. మూడేళ్ల కింద కట్టిన 'మేడిగడ్డ'కుంగింది 'అన్నారం'పగిలింది. ఈ ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది. అధికారంలోకి రాగానే వాటిని కక్కిస్తాం. ప్రజలను దోచుకుతింటున్న సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**ఆదిలాబాద్‌ను మోసం చేశారు:** వైఎస్సార్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి కేంద్రంగా చేపట్టారు. దాన్ని అలాగే కొనసాగిస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1.60లక్షల ఎకరాలకు సాగు నీరందించేది. కానీ సీఎం కేసీఆర్ ఈ ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించి ఆదిలాబాద్ జిల్లాను మోసం చేశారు. 2004లోనే వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తెచ్చారు. ఈ పథకంపై పేటెంట్ కాంగ్రెస్‌దే. ధరణి లేకుంటే రైతుబంధు ఎలాగని కేసీఆర్ అంటున్నారు. మేం అంతకంటే మెరుగైన సాధనం రూపొందించి రైతులను ఆదుకుంటాం.

**సింగరేణిలో గెలవలేక..:** ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులను కుర్చీ వేసుకుని మూయి స్తానన్న సీఎం కేసీఆర్.. ఇప్పుడు ఎక్కడికిపోయారు? గనుల్లో ఇసుక, బొగ్గు, బూడిద ఏదీ వదలకుండా దోచుకున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బందిపోటు దొంగలా మారారు. ఆయన కేసీఆర్ బిడ్డకు, కల్వకుంట్ల కుటుంబానికి కప్పం కడుతున్నాడు కాబట్టే మళ్లీ టికెట్ ఇచ్చారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచే సత్తా కేసీఆర్‌కు లేదు. అందుకే కోర్టుకు వెళ్లి వాయి దా తెచ్చుకున్నారు. సింగరేణి కార్మికులకు కేసీఆర్ దొరికితే బొగ్గుబావుల్లో పాతరేస్తారు. గతంలో సింగరేణి మూతపడే స్థితిలో ఉన్నప్పుడు కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చేసి ఆదుకున్నారనే విష యాన్ని కార్మికులు మరిచిపోవద్దు.

**ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టిస్తున్నారు.:** 2018 ఎన్నికల్లో ధర్మపురిలో శ్రీలక్ష్మీనరసింహుడి దయతో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలిచినా.. ఈవీఎంలను మార్పించిన ఘనత మంత్రి కొప్పుల ఈశ్వర్ కు దక్కింది. ఓట్లను రీకౌంటింగ్ చేయాలని కోర్టు ఆదేశాలిస్తే అధికారులు స్ట్రాంగ్ రూంల తాళాలు పోయాననడం సిగ్గుచేటు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దుర్మార్గాలు చేస్తున్నారు. మా సభకు కరెంట్ సర ఫరా కట్ చేయించారు. ప్రజలు ఎన్నికల్లో మీకు కరెంట్ లేకుండా కట్‌చేస్తారు. ఎమ్మెల్యే బాల్క సు మన్ ఇసుక, సింగరేణి ఉద్యోగాలు, హైదరాబాద్‌లో భూముల కబ్జాలు చేస్తున్నారు. నూరు కేసులు ఉన్నా యని చెప్పిన సుమన్.. ఇప్పుడు వేల కోట్లు ఎలా సంపాదించారు? అవినీతిపై నిలదీసిన ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారు."అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గోదావరిఖని సభలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, రామగుండం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ధర్మపురి సభలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమోహన్ ఇక లేరు



**హైదరాబాద్:** కథానాయకుడిగా, సహాయ నటుడిగా, హాస్యనటుడిగా, కొన్ని చిత్రాల్లో ప్రతినాయకుడిగానూ నటించిన 'ఆల్ రౌండర్' చంద్రమోహన్ (82) ఇక లేరు. కొన్నాళ్లుగా ఆయన గుండె, కిడ్నీ సంబంధిత, మధుమేహం వ్యాధులతో బాధపడుతున్నారు. శనివారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురికాగా.. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 9.45కు చంద్రమోహన్ తుదిశ్వాస విడిచారు. తర్వాత ఆయన భౌతికకాయాన్ని ఫిలింనగర్‌లోని స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడ చిత్ర పరిశ్రమ ప్రముఖులు, అభిమానులు చంద్రమోహన్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రమోహన్‌కు భార్య జలంధర, కుమార్తెలు మధుర మీనాక్షి, మాధవి ఉన్నారు. జలంధర ప్రముఖ రచయిత్రికాగా.. మధుర మీనాక్షి సైకాలజిస్ట్‌గా అమెరికాలో స్థిరపడ్డారు. రెండో కుమార్తె మాధవి చెన్నైలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. అమెరికాలో ఉన్న మధుర మీనాక్షి వచ్చాక సోమవారం మధ్యాహ్నం చంద్రమోహన్ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన మేనల్లుడు, ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ తెలిపారు.

**'రంగుల రాట్నం'తో మొదలై..:** ఏపీలోని కృష్ణా జిల్లా పమిడిముక్కలలో మల్లంపల్లి వీరభద్రశాస్త్రి, శాంభవి దంపతులకు 1942 మే 23న జన్మించారు చంద్రమోహన్. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ప్రఖ్యాత దర్శకుడు కె.విశ్వనాథ్ తమకు దగ్గరి బంధువు కావడంతో.. సినిమాల్లో నటించాలనే ఆసక్తితో చెన్నై వెళ్లారు. బీఎన్ రెడ్డి దర్శకత్వం వహించిన 'రంగుల రాట్నం'(1966) సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయం అయ్యారు. హీరోగా సుమారు 175కుపైగా సినిమాలు చేశారు. మొత్తంగా తన 55 ఏళ్ల సినీ కెరీర్‌లో కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా ఇలా దాదాపు 900కుపైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించారు. తనదైన నటనతో ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారు. పలు తమిళ సినిమాల్లోనూ నటించారు. చంద్రమోహన్ మృతిపట్ల చిరంజీవి, వెంకటేష్‌లతోపాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు నిర్మాతల మండలి సంతాపం వ్యక్తం చేశాయి.

## రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలి: మంత్రి తలసాని

**హైదరాబాద్:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన భాష మార్చుకోవాలని, నోటికి అడ్డూ అదుపు లేని మూరు?డు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారని మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిపై రేవంత్ వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించక పోవడం విచారక రమన్నారు. తాము కూడా రేవంత్ తరహాలో మాట్లాడ గలిగినా, సంస్కారం అడ్డు వస్తోందన్నారు. తెలంగాణ భవ న్‌లో శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో పార్టీ విధానాలను ప్రజలకు వివరిం చకుండా, వ్యక్తులపై పరుష పదజాలం ఉయోగించడంపై కాంగ్రెస్ అధిష్టానం స్పందించాల న్నారు. గజ్వేల్‌లో ఈటల, కామారెడ్డిలో రేవంత్ ఓడిపోతామని తెలిసీ.. పార్టీ అధిష్టానాల మెప్పు కోసం ముఖ్యమంత్రిపై పోటీ చేస్తున్నారన్నారు.

## ఎల్బీనగర్ ను తీర్చిదిద్దుతా... దీవించండి

### ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్

**వివేకానంద పార్కులో మార్నింగ్ వాక్ చేసిన మధుయాష్కి గౌడ్**



వనస్థలిపురం, వాయిస్ టుడే: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ప్రచారంలో వేగాన్ని పెంచారు. శనివారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద పార్కులో వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా మళ్లీ ఓట్ల కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి వస్తున్నారని ఆరోపించారు. స్థానికుడినైన తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి, కాటం పార్వతమ్మ ఎన్ క్లేవ్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నేనావత్ జానకిరామ్ నాయక్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వివేకానంద పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, జూలూరి మహేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయి : దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సుధీర్ రెడ్డి శనివారం ఉదయం ప్రియదర్శిని పార్కు లో వాకర్సు ను కలిశారు. వాకార్సు సభ్యులు సుధీర్ రెడ్డి కి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 2007లో ప్రారంభమైన ప్రియదర్శిని పార్కు తమ హయాం లోనే అభివృద్ధి జరిగిందని తెలిపారు. పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా పార్కును అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామన్నారు. అదేవిధంగా కూర్చోవడానికి గజీబులు, ఓపెన్ జిమ్, యోగా సెంటర్, అత్యాధునిక మూత్రశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో సరూర్ నగర్ చెరువులో చిన్న చిన్న బోట్లతో చేసేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, బోయిని మహేందర్ యాదవ్, రవి, భాస్కర్ గంగపుత్ర, తిలక్, సత్యం, జయశంకర్, అశోక్, వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎస్ఎల్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన




చంద్రయన్ గుట్ట నవంబర్ 11 (వాయిస్ టుడే) బండ్లగూడ : రోడ్లపై రాకపోకలు కొనసాగించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ అదిల్ ఆక్టర్ అవగాహన కల్పించారు. బి ఈ స్టూడెంట్స్ ఐఎస్ఎల్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ట్రాఫిక్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముక్రం వద్దిన్( హెచ్ ఓ డి.హెచ్ అండ్ ఎస్) డాక్టర్ జరీనా సుల్తానా (ప్రొఫెసర్ అండ్ దీన్) స్టూడెంట్ వెల్ఫేర్ (ఐఎస్ఎల్ఈసి).

## బాచుపల్లి లో గుడ్ మార్నింగ్ కుత్బుల్లాపూర్ సమావేశం లో కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 11) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కి చెందిన ప్రణీత్ ఏంటిలా విల్లాస్ వారు ఏర్పాటు చేసిన సమావేశానిక గుడ్ మార్నింగ్ (బ్రేక్ ఫాస్ట్) కుత్బుల్లాపూర్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై వారు ప్రముఖంగా ఎదుర్కొంటున్న నీరు, విద్యుత్తు సమస్యలను విని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు తమ పూర్తి మద్దతు తెలియజేసి హన్మంత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ గెలిపిస్తామని వాగ్దానం చేసారు.



## కుల వృత్తుల అభివృద్ధికి తోడ్పాటునందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 11) : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రజక సంఘం ముఖ్య నాయకులు 150 మంది కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కేపి వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి కృషి చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని రజకులకు 250 యూనిట్ల ఉచిత కరెంట్, దోబీఘాట్ ల నిర్మాణం, బీసీ బందు ద్వారా లక్ష రూపాయల రుణం అందజే యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బాలయ్య, శంకర్, వెంకటయ్య, పురుషోత్తం, సాయిబాబా, యాదగిరి, విటల్,వెంకటేష్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, చంటి, నరసయ్య, చందు, శ్రీనివాస్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఇంటింటా ప్రచారం

**- ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 11) : గత తొమ్మిదేళ్ల కాలంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈరోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ అలీప్ చౌరస్తా నుండి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి 4వ డివిజన్లోని సీనియర్ సిటిజన్స్ పార్క్ వద్ద ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు, అనంతరం 5వ డివిజన్లోని పలు కాలనీలు, 6వ డివిజన్లోని పంచవటి అపార్ట్మెంట్స్ తో పాటు 25వ డివిజన్లోని అనేక కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రగతినగర్ లో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

అనంతరం సినీ దర్శకుడు, నిర్మాత, ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ కార్తికేయన్ రాజు తో పలువురు ఐటీ ఉద్యోగులు, మహిళలు, పురుషులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని పలు డివిజన్లలో ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు , భూగర్భ డ్రైనేజీ, మంచినీటి కష్టాలకు చెక్ పెట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను చేపట్టేందుకు ప్రజా సంక్షేమం కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ ను మూడవసారి హ్యాట్రిక్ సీఎంను చేయాలని అందుకుగాను నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, మరియు అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, ప్రగతి నగర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లో కాంగ్రెస్ జెండా ను ఎగరేస్తం

**- ఆదం సంతోష్ కుమార్**



సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. తార్నాక డివిజన్ లాలపేట, బడి మసీదు, శాంతి నగర్, లిల్లీ మోడల్ స్కూల్, పోచమ్మ టెంపుల్ , వాటర్ ట్యాంక్ శాంతి నగర్ %ఇ% రోడ్ ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఆదం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఏ గడపతట్టినా ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసారని,ఇప్పుడు ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఏ గల్లీకి వెళ్లినా, ఏ గడప తట్టినా ప్రజలు జై కాంగ్రెస్ అంటున్నారని పేర్కొన్నారు. ఓడిపోతామనే భయంతో సికింద్రాబాద్ లో కాంగ్రెస్ ఖాళీఅయ్యిందని సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నారని కానీ కారు గాలి పోయిందని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో షాడో కార్పొరేటర్లతో పరిపాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని మండిపడ్డారు.

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ హయంలో చేసిన అభివ్రుద్దినే చెప్పుకుంటూ చంకలు చరుచుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు ప్రతీ ఇంటికి అందాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని,బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పార్టీ నిరంతరం క్రృషి చేస్తుందన్నారు.తనను భారీ మెజారిటీతో గెలిపించి సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యం ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీర్, హర్షద్, టిప్పు, యాదుల్ల,ఖాజా, అబీద్, జాన్ బై, ఖాదర్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరి అభివృద్ధి, సంక్షేమంలో భాగస్వాములు కావాలి

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 11) : ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, గట్టు అశోక్, అనిత ఆధ్వర్యంలో సూరారం కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాల్లు ఏ. రాణి, లక్ష్మి, శశికళ లతో పాటు 50 మంది మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధిని ఆహ్వానించే వారంతా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని అంతక ముందు 75 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధికి మధ్య తేడాను గమనించి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీని అందించి సీఎం కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ విద్యార్థులతో కలసి దీపావళి పండుగ జంపన ప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) దీపావళి అందరి జీవితాలలో కాంతులు నింపాలనే సంకల్పంతో పండుగ రోజు తల్లిదండ్రులకు దూరంగా వుంటూ చదువుకుంటున్న ప్రభుత్వ గిరిజన హాస్టల్ నిరుపేద విద్యార్థుల తో కలిసి దీపావళి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని జైన్ సమాజ్ కి చెందిన తవిష్ , అధిదేవ్ లు అన్నారు .. దీపావళి పండుగ సందర్భంగా బోయినపల్లి బాపూజీనగర్ లోని ప్రభుత్వ గిరిజన హాస్టల్ లో వుంటూ చదువుకుంటున్న నీరు పెద్ద విద్యార్థులకు విద్యార్థులు శనివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ , గౌతమ్ జైన్ ల అద్వర్యం లో జైన్ సమాజ్ కు చెందిన తవిష్ , అధిదేవ్ లు దాదాపు 155 మంది విద్యార్థులకు మిఠాయిలు , టపాసును అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజెవరు .. అంతరం టపాసులను కలుస్తూ గిరిజన విద్యార్థులతో దీపావళి సంబురాలను జరుపుకున్నారు .. ఈ సందర్బంగా తవిష్ ,అధిదేవ్ లు మాట్లాడుతూ .. సమాజములో అందరు బాగుండాలి అందులో మేముకూడా బాగుండాలి అందరూ మాతో సంతోషంగా ఉండాలనే సంకల్పతో ఈ దీపావళి తమ కు గుర్తుండి పోయేలాగా ఈ కార్యక్రమాన్ని నిరవహిస్తునట్లు తెలిపారు ..ప్రతి ఒకరు ఒకొక దీపం వెలిగిస్తూ చీకటిని పారద్రోలిస్తూ ఒకొక్క మార్పు సాధించుకుంటూ గొప్ప జీవితాన్ని నిర్మించుకుందామని అన్నారు కార్యక్రమం లో ప్రభుత్వ గిరిజన హాస్టల్ వార్డెన్ నీలిమా , స్థానికులు ముకేశ్ , పవన్ , జాన్సన్ , తదితరులు పాల్గున్నారు.



## స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ ఎస్ ఎఫ్) నూతనంగా జిల్లాల అధ్యక్షుల నియామకం

సికింద్రాబాద్, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ అనేది నిజమైన క్రీడాకారులను గ్రామస్థాయిలో టాలెంట్ ఉన్న క్రీడాకారులకు అవకాశాలు రావాలని, అవినీతి నీ క్రీడలలో రూపుమాపాలని, రాష్ట్రస్థాయిలో వ్యాయామ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఎస్ ఎస్ ఎఫ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి రాజేష్ తెలిపారు భవిష్యత్తులో చేసే కార్యచరణ కూడా అమలు చేసి ప్రతి ఒక్కరూ గ్రామ, మండల, జిల్లా , రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఎస్ఎస్ఎఫ్ కు గుర్తింపు తీసుకురావాలని ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు .. శనివారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ జరిగిన సమావేశంలో స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి వినోద్, నాగయ్య లు 4 జిల్లాలకు అధ్యక్షులను నియమించారు . భువనగిరి కి మల్లారెడ్డి, నల్గొండ కి చందన్ రెడ్డి, హైదరాబాద్ కి అన్వేష్, వికారాబాద్ ఆకాష్ లను నియమించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ గణేష్, జనరల్ సెక్రెటరీప్రసాద్, సురేష్, దిలీప్, నరేష్ అచ్చుత్, రమేష్, అన్వేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 12 నవంబరు, 2023

# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

## మల్లారెడ్డి డబ్బు అహంకారాన్ని వదిలించాలి

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు..

పిర్జాదిగూడ, నవంబర్ 11(వాయిస్ టుడే) : నమ్ముకున్న వ్యక్తులను, ఉద్యమ కారులను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు పీర్జాదీగూడ కార్పొరేషన్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలు, తెలంగాణ ఉద్యమకారులు దర్గా సుధాకర్ రెడ్డి (మున్ని), ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జాగృతి కన్వీనర్ శేరి సవితా రెడ్డి, మణిరాం నాయక్, మోటే ఐలయ్యలు తమ అనుచరులతో కలిసి సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అంటే త్యాగాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. ఈ దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలను సైతం కోల్పోయారని అన్నారు. ఈ దేశానికి ప్రదాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న కూడా పదవిని త్యాగం చేసిన చరిత్ర సోనియా గాంధీదని అన్నారు. రెండు సార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న కేవలం ఎంపీగా మాత్రమే కొనసాగి ఏలాంటి మంత్రి పదవులు తీసుకోలేదని అలాంటి వ్యక్తిత్వం కలిగిన రాహుల్ గాంధీని



ప్రధానిని చెయ్యాలని అన్నారు. దానికి బిన్నంగా కేసీఆర్ చరిత్ర ఉందని ఉద్యమం పేరుతో సెంటిమెంట్ తో సీఏం సీటుపై ఎక్కిన కేసీఆర్ నాడు పార్టీ కోసం పనిచేసిన నాయకులను, ఉద్యమ కారులను పక్కనపెట్టి నేడు నోట్ల కట్టలతో వచ్చిన వారికే ప్రాధాన్యతనిస్తూ రాజకీయాలను కమర్షియల్ చేశాడని వాపోయాడు.

**మల్లారెడ్డి అహంకారానికి - మేడ్చల్ ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం....**

ప్రస్తుత మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు మేడ్చల్ ప్రజల ఆత్మగౌరవానికి మల్లారెడ్డి డబ్బు అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని సుధీర్ రెడ్డి అన్నారు. ఏ రోజు ప్రజలతో సంబంధాలు లేని వ్యక్తి జోకర్ మాటలతో,బ్రోకర్ చేష్టలతో సూటు కేసులతో వచ్చి పార్టీ బలోపేతం కోసం పనిచేసిన నాయకులను, ఉద్యమకారులని తీవ్రంగా మోసం చేసిన మల్లారెడ్డిని ఈ మేడ్చల్ నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.రాజకీయాలను డబ్బు మయం చేసి కాలేజ్ సీట్లు అమ్మినట్లుగానే కార్పొరేటర్,కౌన్సిలర్ సీట్లు అమ్మిన చరిత్ర మల్లారెడ్డిదని అన్నారు.ఈ రోజు మల్లారెడ్డి డబ్బు వెదజల్లి ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని మళ్లోసారి మల్లారెడ్డి గెలిస్తే మేడ్చల్ ప్రజలను తూకంలో పెట్టి అమ్ముతాడని అందుకే మల్లారెడ్డి డబ్బు అహంకారాన్ని అణచివెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదీగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, వేముల నాదం గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత బద్రూ నాయక్,ఎర్ర ఐలేష్ యాదవ్, మజార్,పంగా రాజు,కవిడే కుమార్, బొడిగే ఉదయ్ రాజు గౌడ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో బీఎస్పీ జెండాను ఎగరవేస్తాం

### ఎల్బీనగర్ బీఎస్పీ అభ్యర్థి గువ్వల సాయికృష్ణ ముదిరాజ్

### బహుజనుల అభివృద్ధికి బీఎస్పీ కృషి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గంలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓటర్లు ఉన్నారని, వారి ఓట్లతో బీఎస్పీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఎల్బీనగర్ గడ్డపై బీఎస్పీ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని ఎల్బీనగర్ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల సాయికృష్ణ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ జైపూరికాలనీలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గువ్వల సాయికృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కేవలం రోడ్లను బాగు చేసి ఓట్లు అడగడానికి అధికార పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి వస్తున్నారని, కేవలం రోడ్లను బాగు చేసినంత మాత్రాన నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందినట్లు కాదని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. బీఎస్పీ చేస్తున్న పోరాటాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గెలుపొందడం ఖాయమని తెలిపారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం నుండి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికే బీఎస్పీ పార్టీకి ప్రజల నుండి ఎనలేని ఆదరణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 21 డివిజన్లో మహిళా ఆత్మీయ సమ్మేళనం

### మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ డైరెక్టర్ డా.ప్రీతిరెడ్డి



మేడిపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి):- బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలో మంత్రి మల్లారెడ్డి కి మద్దతుగా కార్పొరేటర్ భూక్య సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ డైరెక్టర్ డా,, ప్రీతిరెడ్డి విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి ,వైస్ ప్రెసిడెంట్ సుధారాణి,డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ డైరెక్టర్ డా.ప్రీతిరెడ్డి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తన మామ అయిన చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యేగా బరిలో ఉన్నారని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె అన్నారు. మేడ్చల్ జిల్లాకు తన మామ అయిన మంత్రి మల్లారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, పలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చి మేడ్చల్ జిల్లాను అభివృద్ధి చేశారని ఆమె అన్నారు. ఈసారి జరగనున్న ఎన్నికల్లో మేడ్చల్ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించాలని ఆమె మహిళలను, మేడ్చల్ నియోజకవర్గ ఓటర్లను ఆమె అభ్యర్థించారు.

## 'పట్నం'లో బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ గెలుపు ఖాయం: నోముల జయలక్ష్మి

ఇబ్రహీంపట్నం, వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నోముల దయానంద్ గౌడ్ సతీమణి నోముల జయలక్ష్మి ఓటర్లను కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నోముల జయలక్ష్మి గడప గడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల జయలక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో బీజేపీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

### కార్పొరేటర్ - దొంతిరి హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి, నవంబర్ 11( వాయిస్ టుడే ) : మేడ్చల్ బి.ఆర్.ఏస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ 25వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్థానిక నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించిన ఆయన,కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## గెలిపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

### చెంగిచెర్ల ఎంఎల్ఆర్, అక్షయ కాలనీలో గడపగడపకు కాంగ్రెస్

బోడుప్పల్, నవంబర్ 11 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని 3 వ డివిజన్ లో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను ఓటర్లకు తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తోటకూర వజ్రేష్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పథకాలను ఓటర్లకు వివరిస్తూ..... ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త ప్రభాకర్ గౌడ్, మేకల యాదగిరి ముదిరాజ్, గణేష్ నాయక్, వివిధ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, మహిళాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీపీసీసీ సెక్రెటరీ సొంటిరెడ్డి పున్నారెడ్డి పుట్టినరోజు వేడుకలో హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 11) : ఈరోజు టీపీసీసీ సెక్రెటరీ సొంటిరెడ్డి పున్నారెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఈయ్ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్



కూకట్పల్లి : నవంబర్ 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడ సమతానగర్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ లోని ప్రభాకర్ రెడ్డి నగర్, జింకలవాడకు చెందిన బీజేపీ పార్టీ నాయకులు అబ్దుల్ బాకీ తన వంద మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రతీ నియోజకవర్గంలో ప్రతీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ బలపరుస్తున్న జనసేన పార్టీని గెలిపించండి

### కూకట్ పల్లి జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, నవంబర్ 11(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజక వర్గంలో బిజెపి, జనసేన పార్టీ కలిసి పోటీ చేస్తున్న నేపథ్యంలో తమకు మద్దతు రోజు రోజుకు పెరుగుతూ వస్తుందని ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కేపి.హెచ్.బి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. దేశంలో ఎన్డీఏ నేతృత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని అదేవిధంగా తమను కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుని తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో అనే దానిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మార్పు కోసం జనసేన పార్టీని గెలిపించాలని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కోరారు.

## నువ్వే గెలుస్తావులే బిడ్డ అని పెద్దమ్మ ఆశీర్వాదం



జూబ్లీహిల్స్ నవంబర్ 11( వాయిస్ టుడే) బోరబండ డివిజన్లోని కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజరుద్దీన్ గడపగడప వెళ్లి పాదయాత్ర నిర్వహించారు కొందరు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారు మాట్లాడుతూ బోరబండలోని ప్రజలకు చాలా సమస్యలు ఉన్నాయని వాళ్ళకి డబల్ బెడ్ రూమ్ కూడా రాలేదని అభివృద్ధి కూడా ఏమి జరగలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో గౌస్ సుల్తాన్ రఫిక్ యాదయ్య మన్సూర్ శ్రీనివాస్ షరీఫ్ ఏక్బాల్ సాబీర్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో నరేంద్ర మోడీని టెన్షన్ పెట్టిన యువతి



హైదరాబాద్, నవంబర్ 11 : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విశ్వరూప గర్జన సభలో ఓ యువతి ప్రధాని మోదీని టెన్షన్ పెట్టారు.

మోడీ ప్రసంగిస్తుండగా యువతి విద్యుత్ లైట్లు అమర్చి ఉన్న స్తంభం పైకెక్కి యువతి హల్ చల్ చేశారు. స్థంభంపై నుంచి ఆ యువతి చేతులతో ఏదో చెబుతున్నట్లు కనిపించింది.


దీంతో ప్రధాని మోదీ యువతిని కిందికి దిగాలని కోరారు. నేను నీవు చెప్పేంది వింటాను అని అన్నారు. నీవు స్థంభం పైకెక్కడం మంచి పద్ధతి కాదు అని అన్నారు.

దయచేసి కిందికి దిగి రావాలని కోరారు. నేను మీ కోసమే ఇక్కడికి వచ్చాను' అని అన్నారు. మోదీ ప్రసంగిస్తుండగా యువతి స్తంభం పైకెక్కడంతో సభలో టెన్షన్ వాతావరణం నెలకొంది. మోదీతోపాటు వేదికపై ఉన్న నేతలందరూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## కాంగ్రెస్‌లో చేరిన బేడ బుడగ జంగం యూత్ సభ్యులు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నవంబర్11 (వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేడ బుడగ జంగం యూత్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో వానారసి కుమార్,చింతల దాస్,చింతల కుమార్,పనేటి దయాకర్, పనెటి శ్రీకాంత్, మోతే రాజు, పర్వతం దేవయ్య,చింతల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, తదితరులు ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయగౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, దన్నయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, పన్నాల రాములు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,కౌన్సిలర్ లు దున్నపోతుల రాజయ్య,చింతల సునీత రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి
# కాంగ్రెస్ కు జై కొట్టిన శేరి సవితారెడ్డి



మేడిపల్లి, నవంబర్, 11 (వాయిస్ టుడే) : మలిదశ తెలంగాణ ఉద్యమకారిణి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి మాజీ మహిళా అధ్యక్షురాలు సీనియర్ బి ఆర్ ఎస్ నాయకురాలు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆహ్వానం మేరకు మేడ్చల్ అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది. సుధీర్ రెడ్డి సమక్షంలో అనుచరులతో కలిసిశేరి సవితా రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి బృందానికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన మలిపెద్ది సుధీర్ రెడ్డి.చేరికల అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోవు రోజులలో శేరి సవితారెడ్డికి పార్టీలో సముచిత స్తానం కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజెస్తున్నాను. గత 18 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలోకార్యకర్తగా, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధనలో నా వంతు పాత్ర పోషించానని అన్నారు. ఉద్యమకారులకు అవకాశాలు కల్పించకుండా, ఉద్యమ ద్రోహులకు పెద్ద పీటవేయడంతో విసిగి వేసారి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

మంత్రిమల్లారెడ్డి కార్పొరేషన్ ఎన్నికలలో టికెట్లు అమ్ముకొని ఉద్యమకారులకు మోసం చేశాడని, దనదాహం తీరక పేద ప్రజల భూముల కబ్జాకు పాల్పడుతున్న మల్లారెడ్డిని ఓడించాలని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని అన్నారు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ లోకల్ అభ్యర్థి అని, మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధం లేని నాన్ లోకల్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అని, కూతవేటు దూరంలో పిలిస్తే పలికే వ్యక్తి వజ్రేశ్ యాదవ్‌కు ఓటు వేయాలని, పీర్జాదిగూడ, బోడుప్పల్ ప్రజలకు అవసరం అనుకుంటే వారి ఇల్లు నడిచి వెళ్లేంత దూరంలో ఉందని, కాగ్రెస్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ గెలుపులో బాగస్వామి అవుతానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, శేరి కరుణాకర్ రెడ్డి, కొండకింది సురేందర్ రెడ్డి, జగదీష్, మహిళలు రాణి, లతారెడ్డి, భవాని, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ జాతికి అండగ ఉంటానన్న దేశ ప్రదాని నరేంద్రమోదీ

**క్రిష్ణమాదిగ ను ఓదార్చి క్రిష్ణ నా చిన్నతమ్ముడంటు దైర్యం చెప్పిన ప్రదాని**

సికింద్రాబాద్ నవంబర్ 11: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన మాదిగల విశ్వరూప మహసభ విజయవంత అయ్యింది దేశ నలు మూలలనుండి మాదిగలు లక్షల సంఖ్యలో హజరైయ్యారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ముందుగా మంద క్రిష్ణమాదిగ మాట్లాడుతూ నా జాతి ముప్పై ఏళ్ళుగా శాంతి యుతంగా మా పోరాటం జరిగిందని ఈ పోరాటం లో అనేకులు అశు వులుగా భలిఅయ్యరని మా ఈ సమస్య నేటితో తీరనుఃదని ఆశా భావం వ్యక్తం చేసారు అణగారిన వర్గాలు కోసం ఏ ప్రదాన మంత్రి రాలేదనీ మాకోసం దేశా ప్రదాని రావడం మా అద్రుష్టంగా బావిస్తున్నామంటు బావోద్గేంతో మాట్లాడారు ప్రదాన మంత్రగారు తలసుకుంటే మా సమస్య తీరుపొతుందని అన్నారు అనంతరం దేశ ప్రదాని నరేంద్రమోదీ సుమారు గంట పాటు మాట్లాడారు సభకు హజరైనా జన సందోహాన్ని చూసి ఆశ్చర్య పోయి క్రిష్ణమాదిగ ను అబినందింఛారు క్రిష్ణమాదిగ తల్లి తండ్రులు ధన్యులన్నారు క్రిష్ణమాదిగ ముప్పై ఏళ్ళ ఉద్యమంలో తన జీవితం ప్రజలకు అంకితం చేసారని అన్నారు. మాదిగల ఉద్యమం గురించి నేను తెలుసుకున్నాను మీకు అండగా ఉంటానన్నారు.

## రేగళ్ళ ప్రాంతంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ఏ ఐ ఎఫ్ బి అభ్యర్థి జలగం వెంకట్రావు



కొత్తగూడెం, నవంబర్ 11(వాయిస్ టు డే ) కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జలగం వెంకట్రావు శనివారం లక్ష్మీదేవి పల్లి మండలం లోని రేగళ్ల ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా పర్యటించి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలని, తన హయాంలో ఉన్న ప్రగతిని ప్రస్తుతం ఉన్న ప్రగతిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. తన పర్యటిస్తున్న సమయంలో పొలాలలో పని చేసుకుంటున్న రైతుల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. రేగళ్ళ ప్రాంతంలోనిదకొత్తూరు, బావోజీ తండా, రేగళ్ల, పెద్దతండ, హరియా తండా, కాల్వతండా, మునియాతండ, సూర్య తండా తదితర ప్రాంతాలలోని ప్రజలను కలుసుకుని ఓటును అభ్యర్థించారు. నామినేషన్లు వేసేందుకు చివరి రోజు అయిన శుక్రవారం నామినేషన్ వేసిన జలగం వెంకట్రావు, అనంతరం తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. సమయం లేనందున, సమయం వృథా కానివ్వకుండా, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి వేగంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలను కోరారు. హంగు ఆర్భాటాలకు తావు లేకుండా, నియోజకవర్గంలో మూల మూలకు వెళ్లి ప్రతి ఒక్క ఓటర్ ని కలుసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. తమను నమ్మి ఓట్లు వేసి తమను శాసనసభకు పంపుతున్న ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వపరంగా ప్రజలకు అందాల్సిన అన్ని సౌకర్యాలు ఎలాంటి లాభా పేక్ష లేకుండా అందజేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరుకుంటున్నట్లు కార్యకర్తలకు తెలిపారు. రేగళ్ల ప్రాంత పర్యటన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు లక్ష్మీదేవి పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అను నాయుడుగా ఉన్న సకినాల వెంకటేశ్వర్లును కలిసుకుని తనకు మద్దతు తెలిపవలసిందిగా కోరారు. జలగం వెంకట్రావు పర్యటన సందర్భంగా పలుగ్రామాలలోని నాయకులను, అభిమానులను కలుసుకుని కొత్తగూడెం నియోజకవర్గంలో సుపరిపాలన అందించేందుకు తనకు మద్దతు తెలిపాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలను జలగం వెంకటరావు అభ్యర్థించారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన సిపిఐ నేత రావులపల్లి




భద్రాచలం, నవంబర్ 11 (వాయిస్ టు డే ) సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి జిల్లా లో ఆ పార్టీ ముఖ్య నేత రావులపల్లి రాంప్రసాద్ తన అనుచరులు తో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ పరిణామం భద్రాచలం ప్రాంతం లో సీపీఐ పార్టీ కి తీవ్ర నష్టం అని చెప్పవచ్చు. ప్రగతి భవన్ లో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో చేరారు. గత నాలుగు దశాబ్దాలుగా రావులపల్లి సీపీఐ పార్టీ లో పనిచేస్తున్నారు. వారి తండ్రి దివంగత నేత రావులపల్లీ నాగభూషణం ఏజెన్సీ ప్రాంతం లో కమ్యూనిస్ట్ పార్టీ విస్తరణ లో ముఖ్య పాత్ర పోషించారు. రాంప్రసాద్ తో పాటు సీపిఐ భద్రాచలం పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్, మాజీ ఎంపీటీసీ తెల్లం లక్ష్మీనారాయణ, సీపీఐ అనుబంధ ప్రజాసంఘాల నాయకులు బద్ది బాబి, మురాల డానియల్ ప్రదీప్ , కొలిపాక శివ, మారెడ్డి గణేష్, ఎస్.కె అబ్దుల్ ఖాదర్, అయినాల రామకృష్ణ, ఆకోజు పృధ్వి, ఎండి గఫూర్, గాలి జగదీశ్ రెడ్డి, గంపల ప్రవీణ్, కొంగూరి రాము, నరేంద్ర శాఖ గులాబీ కండువా కప్పుకున్నారు.

## స్కాములంటే కాంగ్రెస్ ..
# ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి ...!

**ఘాటుగా విమర్శించిన బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్...**




పెద్దపెల్లి జిల్లా, నవంబర్ 11 (వాయిస్ టుడే) గోదావరిఖని. స్కీములంటే బీ.ఆర్.ఎస్ పార్టీ స్కాములంటే కాంగ్రెస్... ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి ఈరోజు గోదావరిఖనిలో జరిగిన కాంగ్రెస్ సభ, ఒక దొంగకు మరో దొంగ మద్దతు పలకడానికి వచ్చినట్లుగా ఉందని బిఆర్ఎస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎద్దేవా చేసారు.

స్థానిక చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి సభలో ప్రజల స్పందన చూస్తేనే బిఆర్ఎస్ పార్టీ రామగుండం లో అఖండ మెజారిటీతో గెలువబోతోందని, కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని అర్థమైందన్నారు. ఫెన్షన్ పొందుతున్నవారు చెయ్యెత్తమంటే.. ఒక్క చెయ్యి పైకి లేవలేదని, అంటే కేసిఆర్ పాలనలో పెన్షన్ పొందుతున్న వారు కృతజ్ఞతగా సభలో పాల్గొనక బహిష్కరించా రన్నారు. ఆఖరికి కాంగ్రెస్ కు ఓటేసే వాళ్ళు చెయ్యెత్తమని కోరినా, స్పందన కరువవడంతోనే బిఆర్ఎస్ విజయం ఖాయమైందన్నారు. బిఆర్ఎస్ స్కీంల పార్టీ అయితే, కాంగ్రెస్ స్కాముల పార్టీ అన్నారు. బోఫోర్స్ నుండి బొగ్గు బ్లాకులదాకా కాంగ్రెస్ పాలన అంతా అవినీతి మయమేనన్నారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. కాంగ్రెస్ హయాంలో బొగ్గు బ్లాకులను తమ అనుయా యులకు కట్టబెట్టినందుకే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్ ద్వారానే బొగ్గు బ్లాకులను కేటాయించాలని ఎంఎండిఆర్-2014 యాక్ట్ పార్లమెంట్ లో బిల్లు తెచ్చిందన్నారు. బొగ్గు కుంభకోణంలో నాటి మంత్రి దాసరి నారాయణరావు జైలుకెళ్లిన విషయం గుర్తు తెచ్చుకోవాలన్నారు. 1975లో ఓసీపీలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీయని, ఈప్రాంత కార్మికులు మరో ప్రాంతానికి వెళ్లకుండా ఉండేందుకే జిడికే 5వ గనిని ఓసిపిగా మార్చాల్సి వచ్చిందని, ఒసిపి-5 నూతన గని కాదన్నారు. ఆమాత్రం అవగాహనలేని నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. ఒకనాడు సోనియా గాంధీ బలి దేవత అన్న రేవంత్ రెడ్డి, నేడు సోనియాను తెలంగాణ దేవత అంటున్నాడని, అది నాలుకా తాటిమట్టా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. సమావేశం రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ బీ.ఆర్.ఎస్ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు తోడేటి శంకర్ గౌడ్ మాదాసు రామమూర్తి జే.వి.రాజు చిప్ప రాజేష్ జిమ్మి బాబు అనుముల కళావతి పిల్లి రమేష్ ముల్కల్ల గోవర్దన శాస్రి శాంత లక్ష్మి స్వాతి తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తా..!

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 11 (వాయిస్ టుడే) గోదావరిఖని. పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. రామగుండం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఇఎస్ఐ ఆస్పత్రి అందని ద్రాక్షగా మారిందని ఆస్పత్రుల్లో వైద్యులు సరిగ్గా లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు గోదావరిఖని రమేష్ నగర్ లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా డివిజన్, కాలనీ వాసులను కలిసి బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంధ్యారాణి కోరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..

సింగరేణి, ఎన్టీపీసీ ఆర్.ఎఫ్.సి.ఎల్ వంటి బడా పరిశ్రమల్లో పనిచేసే వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు వైద్యం అందించే ఇఎస్ఐ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది లేక ప్రజలు అనేక రకాలుగా నష్టపోతున్నారని అన్నారు. చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండి లాగే కార్మికులు చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని దీంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. పర్మినెంట్ కార్మికులకు ఆయా సంస్థలు వైద్య సేవలు అందిస్తున్నాయని కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నారని కార్మికులు గుర్రుగా ఉన్నారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నారని అక్కడికి వెళ్ళి వైద్యం చేయించుకుంటే విధులకు హాజరు కాలేక పోతున్నామని దీంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోవాల్సి వస్తుందని కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారని సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం బిజెపి అభ్యర్థిగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఈఎస్ఐ ఆస్పత్రి కి కృషి చేస్తానని సంధ్యారాణి ప్రజలకు తెలిపారు. ప్రజాస్వాద యాత్రకు వెళ్లిన సంఘరానికి మహిళలు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.







## దీపావళి పండుగకు టపాసుల అమ్మకాలు తగ్గాయి...!

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 11 (వాయిస్ టుడే) గోదావరిఖని పెద్దపల్లి మంచిర్యాల రెండు జిల్లాల. మధ్య గోదావరి నది ఒడ్డున ఎస్ఆర్ఆర్ ఫైర్ వర్క్ ఏడు సంవత్సరాల నుండి కొనసాగిస్తుంది గోదావరిఖని మంచిరాల ప్రాంతంలో ప్రజలు కొనుగోలు చేసేవారు. దీపావళి పండగ సందర్భంగా దీపాలు పెట్టి పటాకాలు కాల్చుకోవడం మన సంప్రదాయం టపాసులు కాకర వత్తులు చిచ్చుబడ్లు చిన్నపిల్లలకు భూచక్రాలు తాడు పాము బిళ్ళలు తుపాకులు చిన్న రీల్స్ ఆడుకోవడం మన సంప్రదాయం ఎస్ ఆర్ ఆర్ ఫైర్ వర్క్ గత కొన్ని సంవత్సరాల నుండి తపాకాయలను వ్యాపారం కొనసాగిస్తున్నారు.

ఈసారి అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని టపాకాయల యజమానిలు తెలిపారు.

# డివిజన్ 32లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటెందుకెయ్యాలని ఒక్క సారి ఆలోచించండి

## వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దు -ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ 11నవంబర్ (వాయిస్ టుడే) గ్రేటర్ వరంగల్ లో నిర్వహిస్తున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని బిజెపి తూర్పునియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు వ్యక్తం చేశారు. శనివారం నాడు 32, వ డివిజన్ కీర్తి బార్, భగత్ సింగ్ నగర్, బీరన్న గుడి, కొయ్యవాడ, బ్రిలియంట్ స్కూల్ ప్రాంతాల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రదీప్ రావు ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.. బిజెపికి రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ పెరిగిపోతుందన్నారు. నరేంద్ర మోడీ గారిపాలనపట్ల ప్రజలు విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నారన్నారు. దేశంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో, తూర్పు నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన రావాలన్నా, కుటుంబ పాలన పోయి అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలన్న ఈ సారి ఎన్నికల్లో బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఒక ఎమ్మెల్యే తలుచుకుంటే నియోజకవర్గాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేసుకోవచ్చో తాను చూపిస్తానన్నారు. డివిజన్ లో ఉన్న ఏ సమస్యకూ పరిష్కారం చూపలేకపోయారన్నారు. రహదారులు, డ్రైనేజీలు, నాలాలు అధ్వాన్నంగా తయారయ్యాయని, చిన్నపాటి వర్షానికే ముంపు సమస్య తలెత్తుతున్నదన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకుండా, వైపరిత్యాలు సంబవించినప్పుడు మాత్రమే హడావిడి చేస్తున్నారే తప్ప పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఏ పదవీ లేకున్న ఇన్ని సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతోనే, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ వారి మద్యే ఉంటున్నానన్నారు. వారి కష్టాలు, సమస్యలు, నియోజకవర్గంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నగరంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. కేంద్రం నుండి నిధులు, పరిశ్రమలు తెప్పిస్తానని తద్వారా మన నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు, జీవనోపాధి కల్పిస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు మాత్రమే అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రదీప్ రావు గారికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న గోపాల నవీన్ రాజ్

### పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి.. బిఆర్ఎస్ కు భారీ షాక్

వరంగల్(వాయిస్ టుడే) బిఆర్ఎస్ పార్టీకి చెందిన గోపాల్ నవీన్ రాజ్ శనివారం నాడు ఉదయం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాదులోనే రేవంత్ రెడ్డి నివాసంలో నవీన్ రాజ్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువకుల బలం అధికంగా ఉన్న లీడర్ గా గుర్తింపు పొందాడు. ప్రత్యర్థులను సైతం తన వైపు చాక చాక్యంగా తిప్పుకొని కలుపుకపోవడం ఈయన నైజం. ప్రస్తుత తరుణంలో బిఆర్ఎస్ పార్టీలో పని చేయడం ఇష్టం లేక కొండా మురళీధర్ రావు రేవంత్ రెడ్డి వారు కోరడం ద్వారా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని తెలియజేశారు. ఈ నేపథ్యంలో వరంగల్ పరకాల లో బిఆర్ఎస్ కు ఊహించని షాకే తగిలింది. ఈ కార్య క్రమంలో కత్తెరసాల శ్రీధర్ కోడం కృష్ణ బిల్ల పవన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## "ఏకశిల డిజి స్కూల్ లో "ఎకో ఫ్రెండ్లీ దీపావళి"

వరంగల్: దేశమంతా ఆనందోత్సవాల మధ్య భారతీయ ధర్మానికి, సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను కాలుష్యరహితంగా జరుపుకోవాలని అవగాహన కలిగిస్తూ శనివారం రోజు వరంగల్, శివనగర్ లోని "ఏకశిల డిజి స్కూల్" లో 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి' ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి దీపపు ప్రమిదలలో ప్రదర్శన ఇచ్చారు 108 దీపాలను వెలిగించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దీపావళి పర్వదిన విశిష్టతను తెలియజేస్తూ ఆధునిక రసాయనాలతో రూపొందుతున్న బాణాసంచాను ఉపయోగించడం వల్ల కలుగుతున్న అనర్థాలను, వాటి వల్ల మానవాళికి కలిగే ప్రమాదాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కాలుష్య రహిత కాగితపు క్రాకర్స్ను సొంతంగా తయారు చేసి కార్యక్రమం లో ప్రదర్శించడం జరిగింది.

కాలుష్య రహిత దీపావళిని ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించి జరుపుకో వాలని 'ప్లకార్డులు' తో ప్రదర్శన ఇచ్చారు. 'ఎకో ఫ్రెండ్లీ దీపావళి' పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులకు, తల్లి దండ్రులకు దీపావళి శుభాకాంక్షలను తెలుపుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ డైరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు దీపావళి పండుగ ప్రత్యేకతగా ఏర్పరచిన ప్రదర్శనను తిలకించి, "పర్యావరణానికి హాని చేయని బాణా సంచాను ఉపయోగించాలని, అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ బేతి కొండల్రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లవ కుమార్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## వరంగల్, తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ మద్దతు తెలిపిన దాసి రాందేవ్



వరంగల్ 11నవంబర్ (వాయిస్ టుడే) గ్రేటర్ వరంగల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసి రాందేవ్ గురువారం రోజున తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి సురేఖకు తన మద్దతు తెలుపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్యంలో, మంత్రి పదవి చేసి, ఆ తరువాత రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత మంత్రి పదవి కూడా రాజీనామా చేసి తానేంటో నిరూపించుకుందని ఈసారి కొండ మురళీ సురేఖ నాయకత్వంలో ముందుకెళ్లాలని కాంగ్రెస్ చేసిన మంచి పనులు అలాగే కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పుడు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ వృద్దులు, రైతులు, వితంతువులు, %ాజ ూ. దీజ% మైనార్టీలకు అండగా, కాంగ్రెస్ పార్టీఉంటుందన్నారు ఈనాడు రాష్ట్రంలో విచ్చలా విడిగా మద్యం షాప్ లు, బెల్ట్ షాపూలు కల్తీ మద్యం తో చిన్న వయసులోనే వితంతువులుగా మారుతున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కరెంట్, బస్ చార్జీలు, ఇంటి పన్నులు రిజిస్ట్రేషన్ చార్జీలు 200% పెంచి అన్ని వర్గాల ప్రజల రక్తం తాగుతుంది అన్నారు ప్రజలంతా ఈ విషయాన్నీ గ్రహించాలని అన్నారు.

## సృజనోత్సవాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థులు

నర్సంపేట 11 నవంబర్ (వాయిస్ టుడే) చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు సృజన టీవీ ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శనివారం తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్ కుమార్, బి శివానందలు ఈనెల 10న వరంగల్ లోనీ లర్నస్ ల్యాండ్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సృజనోత్సవ పోటీలలో పాటల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈనెల 15న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడం జరుగు తుందన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను. చైర్మన్ ,ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండే కరుణాకర్ రెడ్డి జగదీశ్వర్ ,వెంకటేశ్వర్లు వీరాచారి, మేడి రమేష్ గౌడ్ బాలరాజు. చేరాలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

తొర్రూర్ 11 నవంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు.

శనివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో పాఠశాల క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడుతూ.... విద్యార్థి నాయకులుగా ఎన్నికైనవారు తోటి విద్యార్థులకు రోల్‌మోడల్‌గా నిలువాలని సూచించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని, సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని...దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. వివేకా నందుని స్ఫూర్తి తో అతని అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి కీర్తి ప్రతిష్ట తేవడం లో నవసమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర అని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో టపాకాయలు కాల్చి ముందస్తు దీపావళి సంబరాలను నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ విశ్వరూప మహాసభకు



వాయిస్ టుడే బోధన్: రెంజల్ మండలం శనివారం నుండి బయలుదేరిన దండోరా దళం ( ఎమ్మార్పీఎస్ ) లక్ష్మి గారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ బోధన్ నియోజక వర్గ కో ఇంఛార్జి బండారి పోశెట్టి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దగుల సాయిలు కిన్నెర మోహన్ లక్ష్మి మహేష్, ధర్పల్లి సాయిలు సాకలి గారి సాయిలు గంగాధర్ బండారి శ్రీనుతో పాటు తదితరులు వెళ్లారు.

## అల్లి సాగర్ రిజర్వాయర్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామ శివారులో అలీ సాగర్ రిజర్వాయర్లో గుర్తుతెలియని మృతదేహం వృద్ధుని మృతదేహం లభ్యమైనది శనివారం రిజర్వాయర్ గేట్ల వద్ద మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులు సమాచారం అందించారు వృద్ధుని వయసు 60 నుంచి 70 పైన ఉంటుందని వృద్ధుని తెల్ల బనియన్ ధోతి శరీరంపై జంజర చేతిలో కర్ర మృతి దేహంవద్ద లభించాలని పోలీసులు తెలిపారు మృతుదేహాన్ని పోస్టుమార్టం నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతుడి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లోకి 20 మంది చేరిక



వాయిస్ టుడే బోధన్ : ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు 20 మంది వరకు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నుంచి అజబ్ నరసయ్య బాయ్ లింగం నీలపు నర్సింలు కొండ యాదయ్య అజపు రవి పెద్దలు ముదిరాజు సంఘం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట్నపల్లి రాజయ్య గౌడ్ కృష్ణారెడ్డి హనుమంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పరుగే సాయిలు అనిల్ రెడ్డి ఐటి సాయి రెడ్డి మహమ్మద్ అజాజ్ పాల్గొన్నారు వచ్చేసిన ప్రతి ముదిరాజ్ సోదరులందరికీ కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని మాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు.

## ఇంటింటి ప్రచారంలోమేనిఫెస్టోని వివరిస్తూ ప్రచారం బి ఆర్ ఎస్ నాయకులు

వాయిస్ టుడే బోధన్: అమ్మదాపూర్ మండలం శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎండీ షకీల్ ఆమెర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఊట్ పల్లి రాజీవ్ నగర్ తండా సంగం, గ్రామాలలో ఎన్డీ సీ బీ డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాణిక్ వెంకట్ రెడ్డి బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్ ఏ ఎం సి డైరెక్టర్ వినోద్ నాయక్ లు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ఇంటి ఇంటికి బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో ని వివరిస్తూ ప్రచారం నిర్వహించారులి





## ఏక చక్రేశ్వర శివాలయంలో మాస శివరాత్రి స్వామివారి కళ్యాణం

వాయిస్ టుడే బోధన్: శ్రీ ఏకచకాయేశ్వర శివాలయం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు మంగళహారలతో స్వామివారికి పూజలు హైందవ సాంప్రదా సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ నాలుగు నెలల నుండి స్వామి వారి సన్నిధిలో నిత్య కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు స్వామి వారి కళ్యాణం లో భాస్కర్ నాగభూషణ్ దంపతులు పాల్గొన్నారు భక్తులు పెద్ద సంఖ్యలు స్వామి వారి కళ్యాణం పాల్గొని స్వామివారి కృపకు ప్రాత్రులుగా కాగలరని తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుజ్జి ప్రధాన అర్చకులు గణేష్ పంతులు మహేష్ శివకుమార్ పంతులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే బోధన్: బి ఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఏ ఆర్ పి క్యాంప్ ముదిరాజుల కుల దైవమైన 75 సంవత్సరాల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ సతీమణి గౌరవ ఆయేషా ఫాతిమా నిజాంబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్ పెద్దమ్మ తల్లి గర్భగుడి లోనికి వెళ్లి పెద్దమ్మ తల్లి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టినారు తదనంతరం పెద్దమ్మతల్లి దర్శించుకుని తల్లి ఆశీర్వాదం తీసుకొని ప్రచారం మొదలు పెట్టిన గౌరవ ఆయేషా ఫాతిమా బోధన్ ఎమ్మెల్యేలను కారు గుర్తుకే గెలిపించండి బోధన్ ఎమ్మెల్యేని గెలిపించండి మినిస్టర్ అయితే మనకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని అయిషా వెల్ఫేర్ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా మాట్లాడుతూ గ్రామంలో వాడ వాడ వీధి వీధినా ర్యాలీలో జడ్పీ వైస్ చైర్మన్ ఎంపీపీ మండల సర్పంచులు మండల అధ్యక్షులు మండల ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు ర్యాలీలతో భారీ పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.



# భారీ మెజారిటీతో గెలుస్తా!

**ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు**

**అందరూ సమన్వయంతో ముందుకెళ్లాలి...**

**-ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ (వాయిస్ టు డే) హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ మర్రి యాదవ రెడ్డి సభాధ్యక్షతన బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి అనుచరులు సుమారు 600 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరినీ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మరియు డివిజన్ ఇన్చార్జిల సమక్షంలో అందరినీ సమన్వయం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ఆనాడు 2001లో తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ప్రారంభించిన టువంటి పార్టీ, రాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణ ధ్యేయంగా మునుముందుకు సాగుతుందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక అయిన రాకేష్ రెడ్డి తన అనుచరులు సుమారు 600 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ అందరినీ సమన్వయం చేసి,అన్ని డివిజన్ల లో బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇప్పుడు చేరినటువంటి నాయకులకు సైతం సామాన్యాయం చేయాలని,వారందరినీ కలుపుకుపోవాలని అన్నారు. రాకేష్ రెడ్డి తో పాటు అనేక దైవిక కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొనడం జరిగిందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో గల కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల్లాగా అందరూ కలిసిమెలిసి ఉండి,ఐక్యతతో పనిచేసి భారీ మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ 20 రోజులు ప్రతి ఒక్కరు సైనికుల్ల గా పనిచేయాలని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని చేపడుతూ వినూత్న రీతిలో ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే దిశగా పనిచేస్తున్నానన్నారు. ఇటీవల కేటీఆర్ ఇక్కడి సమావేశానికి వచ్చినప్పుడు గతంలో ఎంత మెజారిటీ వచ్చింది అంటే 37,000 అని చెప్పానని,ఇప్పుడు 50,000 దాటాలని ఆయన చెప్పారని అన్నారు. కానీ ఇప్పుడు మీ అందరిని చూస్తుంటే ఆ మెజారిటీ కంటే ఎక్కువనే వస్తుందన్నారు.బిఆర్ఎస్ లో ఇటీవల చేరిన రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్ అని,భవిష్యత్తు తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని, వారి సారథ్యంలో భారత రాష్ట్ర సమితిలో ఎంతోమందిని యువ ప్రజా ప్రతినిధులు తయారు చేస్తున్నారని అన్నారు. ఇక్కడికి వచ్చినటువంటి యువత ఒక్కొక్కరు ఒక్కొక్క శక్తిగా పనిచేస్తారని, మల్టీ టాలెంటెడ్ గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ తూర్పు పశ్చిమ ఎన్నికల సమన్వయకర్త ఈగ మల్లేశం, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్,సోదా కిరణ్, గుంటి రజిత శ్రీనివాస్, ఇమ్మడి లోహిత రాజు,అభినవ్ భాస్కర్,బొంగు అశోక్ యాదవ్,మానస రాంప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, నార్ల గిరి రమేష్, నయీముద్దీన్, పులి రజనీకాంత్, శివశంకర్, నలబోల సతీష్, సంపత్ రెడ్డి, కంజర్ల మనోజ్, నజీర్,ఖలీల్, జన్ను జకార్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 జయంతి వేడుకలు

కరీంనగర్, నవంబర్ 11 (వాయిస్ టుడే): మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ పీసీసీ నాయకులు వైద్యుల అంజన్ కుమార్ లతోపాటు తదితరులు అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తాజ్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ గారి ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని భారతదేశపు మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో జేఎన్టీయూ కాకతీయ ఉస్మానియా లాంటి ఎన్నో యూనివర్సిటీలను నిర్మించినారని పవిత్రమైన మక్కా మసీదులో పుట్టిన ఆజాద్ గారు ఏఐసీసీ అధ్యక్షులుగా మొదటి విద్య శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినాడని ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహన్ వెన్న రాజ మల్లయ్య ముల్కల ప్రవీణ్ కలవల రామచందర్ వంగల విద్యాసాగర్ పురం రాజేశం కుర్ర పోచయ్య ఇమ్రాన్ షబానా మహమ్మద్ షహేన్షా నిహాల్ రమేష్ మన్నే జ్యోతి రెడ్డి ఊరడి లత కరీం నవాజ్ వాసిం ములుగు ప్రకాష్ నూనె గోపాల్ రెడ్డి రమేష్ జీడి నాగరాజ్ ఏం డి సాజిద్ మహమ్మద్ అజ్మత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ డాక్టర్ జగదీష్ సోన్కర్

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్11:శ్రీ రాజ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ డాక్టర్ జగదీష్ సోన్కర్ , అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,రాజన్న సిరిసిల్ల దర్శించుకుని ప్రత్యేక పూజలు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ పర్యవేక్షణకు తిరుపతిరావు ఇన్స్పెక్టర్ అశోక్ పోసాని రాజు మరియు వేములవాడ ఆర్డిఓ పి మధుసూదన్ ఎమ్మార్వో మహేష్‌లు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి,రుద్రంగి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రం లోని కృష్ణవేరి టాలెంట్ స్కూల్‌లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థి విద్యార్థులు అలంకరించి దిపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరినాథ్ రాజు మాట్లాడుచూ దీపావళి పండుగను అందరు ఘనంగ జరుపుకోవాలని ,అందులో భాగంగా బానసంచి, ఉపాకులు కాల్చకూడదని తెలిపారు.దాని వలన శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం అధికం పెరుగుతుందని తెలిపారు.కాలుష్య నివరణ మన అందరి భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య ,పడాల సురేష్ మరియు ఉపాణ్యయాని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా పార్టీ కార్యాలయం ప్రారంభం



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ చౌరస్తా దగ్గర బిజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అన్న వేని వేణు పట్టణ అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా అట్టి కార్యాలయాన్ని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బోగ శ్రావణి.ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి,కౌన్సిలర్ కల్లెడ సునీత,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుర్ధాని భాగ్యలక్ష్మి,ఆకుల మహేష్,ముత్యం రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,లక్ష్మినారాణ,శ్రీనివాస్, మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ రాజారెడ్డి, గోపాలజి, రాంరెడ్డి, మధుకుమార్, విష్ణు,సతీష్, శేఖర్, అంజలి, శోభారాణి, సుజాత,అనూష,రాజవ్వ,లవణ్య మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురుమల్ల శ్రీనివాస్



కరీంనగర్, నవంబర్ 11 (వాయిస్ టుడే): కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అధ్వర్యంలో నగునూరు గ్రామానికి చెందిన భూపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, ఎల్కపల్లి వీరేశం, మహేష్, కొతకొండ ప్రవీణ్ పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు కాంగ్రెస్ లో చేశారు మరియు కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ లో బిఆర్ఎస్ అధ్యక్షులు అండెం ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, ఎడ్ల శివ, తిరుపతి రెడ్డి, సాగర్, రఘుపతి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురుమల్ల శ్రీనివాస్.

## బిఆర్ఎస్ అధర్మాన్ని నమ్ముకునీ అడ్డదారుల్లో గెలుస్తుంది

**కరీంనగర్ లో ధర్మాన్ని గెలిపించండి..**

**బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్, నవంబర్ 11 (వాయిస్ టుడే): బిఆర్ఎస్ పార్టీ అధికార కోసం, ఓవర్గమెప్పుకోసం కరీంనగర్లో పడరాని పాట్లు పడుతుందని, గత మూడు పర్యాయాలు కరీంనగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన గంగుల కమలాకర్ అధర్మంగానే గెలిచారని, కరీంనగర్లో ధర్మాన్ని గెలిపించాల్సిన అవసరం ఉందని, ధర్మరక్షణ కోసం అనునిత్యం ఆలోచన , పోరాటం చేసే ఎంపీ బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు కోరారు. శనివారం కరీంనగర్ లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఎన్నికల సమరంలో నియోజకవర్గ ప్రజలంతా ధర్మంగా బిజెపికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎంపీగా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కోసం ఎనిమిది వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశారన్నారు.



## బోధన్ టౌన్ 29వ వార్డులో గడప గడపకు బి ఆర్ ఎస్ ప్రచార కార్యక్రమం

వాయిస్ టుడే బోధన్: శనివారం సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు మరియు ఎమ్మెల్యే షకీల్ అమీర్ గారి అభివృద్ధి పనులను మరియు మేనిఫెస్టోలో పొందుపరిచిన విషయాలను ప్రజలకు తెలియపరుస్తున్నా బి ఆర్ ఎస్ నాయకులు పూజారి లింగం మజీద్ భాయ్ కాళ్ల మహేందర్ నగేష్ కేశవులు బాదావత్ శ్రీనివాస్ సమీపటేల్ ఫర్హాత్ పటేల్ సయ్యద్ మొయిజుద్దీన్ ప్రభు కొండ్లెపు ప్రవీణ్ బోదు గణేష్ రామకృష్ణ షేక్ అజర్ ప్రవీణ్ కార్యకర్తలు నాగేష్ సాయినందు అనిల్ పాల్గొన్నారు.




## అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వడ్డీ మోహన్ రెడ్డి శివాలయంలో పూజలు

బోధన్: నవీపేట్ మండల్ నాళేశ్వర్ గ్రామంలోని శివాలయంలో పూజలు నిర్వహించి శివయ్య ఆశీస్సులు తీసుకోని మొదటి రోజు ప్రచారాన్ని నాళేశ్వర్ తుంగిని నిజాంపూర్ లింగపూర్ శాఖపూర్ సిరన్ పల్లి గ్రామాల నుండి ప్రారంభించిన బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డి మోహన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ మూడుసార్లు షకీల్ కి ఓటు వేస్తే రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యిండు అలాగే సుదర్శన్ రెడ్డికి ఆరుసార్లు ఓటేస్తే మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి అయ్యిండు అని 25-30 సంవత్సరాల నుండి ఈ రెండు సినిమాలు చూసి చూసి ప్రజలు విసిగిపోయారు అని ఇప్పుడు మీ సమస్యల గురించి చూసినట్లయితే కొత్తగా రేషన్ కార్డు రాక ఐదు సంవత్సరాల పైనే అయ్యింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అడ్లూరి శ్రీనివాస్ సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్ నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్ బిజెపి సీనియర్ నాయకుల శక్తి కేంద్రం ఇంచార్జ్ లు బూత్ అధ్యక్షులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## చింతకుంట రాజీవ్ గృహకల్ప కాలనీ లో మండల మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం

కొత్తపల్లి చింతకుంట నవంబర్ 11(వాయిస్ టుడే) శనివారం కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామం రాజీవ్ గృహకల్ప కాలనీ లో కొత్తపల్లి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు, గుగులోతు దివ్య ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గుర్రం సత్యం గౌడ్, బూరుగు శివ ప్రసాద్, మర్రి ప్రణయ్ కుమార్, రమేష్ చారి, గంగ మహేష్, ప్రభాకర్, వరలక్ష్మి, గ్రామ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎలగందల్ గ్రామంలో గడపగడపకు ప్రచారం

కొత్తపల్లి ఎలగందల్ నవంబర్ 11(వాయిస్ టుడే) శనివారం రోజు ఎలగందల్ గ్రామం లో 11. వ బూత్ లో గ్రామ అధ్యక్షుడు బోనాల శంకర్, బూత్ కన్వీనర్ కో కన్వీనర్ రాజు తునికి సాయి, ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్తించిన నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒక్కసారి చుడండి మళ్ళీ అవకాశం ఇచ్చి చుడండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తాడు మంత్రి గంగుల కమలాకర్ గారూ మీ ఓటు అభివృద్ధి కె వేసి గెలిపించండి అని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో శ్రీను,, రవి, రంజిత్, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## డీసీసీ ఉపాధ్యక్షులు గా కల్వల రాంచందర్ నియామకం



కరీంనగర్, నవంబర్ 11 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కల్వల రాంచందర్ గారిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియమిస్తూ తన కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి ఎస్.సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, కల్వల రాంచందర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 12 నవంబరు, 2023

# రాజకీయంగా జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటాం

## పెదగాని కళావతి- సోమయ్యగౌడ్‌లు



తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 11: తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రము లోని స్థానిక పట్టణ సాయినగర్ లో పి సోమయ్య గౌడ్ కు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈ సార్వత్రిక శాసన సభ ఎన్నికల లో అండ గా ఉండి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని-ఝాన్సీరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తొర్రూర్ మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ లు పెదగాని.సోమయ్యగౌడ్,పెదగాని కళావతి దంపతులు అన్నారు.తాజా గా బిజెపి పార్టీ కి సోమయ్య దంపతులు రాజీనామా చేసి పాలకుర్తి లో జరిగిన కాంగ్రెస్ సభ లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ లో చేరిన సోమయ్య దంపతుల ను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ లో స్వాగతం పలికారు.ఈ సందర్భం గా పెదగాని సోమయ్యగౌడ్ మాట్లాడుతూ., రాజకీయం గా జన్మనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.1995 లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు.2006 లో భార్య పెదగాని కళావతి ని సర్పంచ్ గా గెలిపించు కోవడం జరిగిందన్నారు.పాలకుర్తి నియోజక వర్గం లో పేద ప్రజల కు సేవలు చేసేందుకు వచ్చిన ఝాన్సీరెడ్డి,యశస్వినిరెడ్డి లకు అండ గా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపారు.సేవలు చేసేవారు పాలకుర్తి కి రావడం అదృష్టం గా ఉందన్నారు. ముప్పై యెండ్ల గా ఎలాంటి స్వార్థం లేకుండ సేవ లు చేస్తున్నారన్నారు.పాలకుర్తి లో కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించేందుకు ప్రజలు సిద్ధం గా ఉన్నారని,రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు.



## బద్దిపల్లిలో బీజేపీ పార్టీ గడపగడపకు ప్రచారం

కొత్తపల్లి బద్దిపల్లి నవంబర్ 11(వాయిస్ టుడే) శనివారం రోజు బద్దిపల్లి గ్రామం లో బీజేపీ నాయకులు గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామానికే వచిన్న పథకాలు నిధులు కేంద్ర ప్రభుత్వానివే అని అన్నారు ప్రతీది ఎంపీ బండి సంజయ్ గారూ తీసుకొచ్చిన నిదులే అని చెప్పడం జరిగింది ఈ కారిక్రమంలో మహిళలు భారీ ఎత్తున స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పు తిరుపతి, పోర్తి అనిల్, మునిగాల అనిల్, రాచమల్ల సంజీవ్, పెరుక శ్రీకాంత్, శ్రీపతి మదన్, పెరుక భాస్కర్,ఉప్పు ప్రశాంత్,మునిగాల సుమన్, మునిగాల సుదర్శన్, మునిగాల సాయిచంద్, పాలోజి సాయికృష్ణ,రాజనీకాంత్, కొమ్ము నవీన్. సుద్దాల జాన్, సుద్దాల వెంకటేష్,పాలోజి శివ కుమార్ గ్రామ కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి మాటలకు హర్షం వ్యక్తం చేసిన ముదిరాజులు

**ముదిరాజుల రిజర్వేషన్ మార్చడం పై రేవంత్ రెడ్డి మాట్లాడటం సంతోషం.**

**ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చడం హర్ష నియమం.**

**ముదిరాజులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించండి**



మునగాల నవంబర్ 11 (వాయిస్ టుడే ) ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో శనివారం రోజు జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చుతామని అనడం సంతోషకరమని బీసీ సంఘం మునగాల మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు, మత్స్య సహకార సంఘం సొసైటీ చైర్మన్ పిట్టల శ్రీను హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో ముదిరాజులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని ముదిరాజులను రేవంత్ రెడ్డి రిజర్వేషన్ మార్చుతామని అనటం సంతోషకరమైన విషయం అన్నారు .

## ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**మునగాల మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన మండల నాయకులు, కార్యకర్తలు**



మునగాల నవంబర్ 11 (వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ విజయ పతాకం ఎగరవేస్తుందని, కోదాడ గడ్డపై మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ జండా ఎగరవేయాలని దీనికి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందికొండ సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య, రాజేష్ ,ఎల్ శ్రీను, షేక్ జానీ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో 20 మంది యువకులు చేరిక



బోధన్: ఎడపల్లి మండలంలో శనివారం ఏఆర్పి క్యాంప్ దుబ్బ తండా టిఆర్ఎస్ పార్టీ వీడి 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ చేరిక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో ఆ కురుక్షేతులై టీపీసీసీ మాజీ మంత్రివర్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో యువకులు చేరిక బి ఆర్ ఎస్ వాగ్మేర సిద్ధార్థ్ వార్డ్ మెంబర్ దుబ్బ తండా బంజారా యూత్ ప్రెసిడెంట్ రవీందర్ వసంత్ సర్దార్ ప్రకాష్ రవి సురేందర్ శ్రీనివాస్ కిరణ్ ఫారుక్ పి శ్రీనివాస్ మాజీ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో యువకులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు యువకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైతాపూర్ రాంగోపాల్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

## రెడ్ ఫ్లాగ్ అభ్యర్ధిని గెలిపించండి

**బిజెపి, బిఆర్ఎస్‌ని ఓడించండి**

పాలకుర్తి 11 నవంబర్ వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణలో అధికార బిఆర్ఎస్ పార్టీని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని ఓడించాలని ఎంఎల్ పిఐ(రెడ్ ఫ్లాగ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఆ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎంఎల్ పిఐ (రెడ్ ఫ్లాగ్) బుజందర్ మాన్యపుని పోటీలో నిలబెట్టిందని,ఆయన ను గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు విన్నవించింది. పాలకుర్తి నియోజకవర్గానికి ఎంతో పోరాట చరిత్ర, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగియున్నదని గుర్తు చేశారు. పోరాటాల గడ్డపై అమరుల బాటలో పయనించే రెడ్ ఫ్లాగ్ అభ్యర్థి బుజెందర్ మాన్యపుని గెలిపించాలని కోరారు.



## బ్రాహ్మణపల్లి బిజెపినాయకులు గడపగడప ప్రచారం

బోధన్: ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి మన యొక్క బోధన్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డీ మోహన్ రెడ్డి యొక్క గెలుపు కొరకు బ్రాహ్మణపల్లి గ్రామంలోని గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ జగదీష్ రెడ్డి అశోక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## పెద్దన్నతోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్ముతున్న జనం

నర్సంపేట 11నవంబర్ (వాయిస్ టుడే) నర్సంపేట పట్టణంలోని 13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ లోకి చేరిక గులాబీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారుమండల వినోద్ కుమార్బ్బాస రాజ్ కుమార్ దండు క్రాంతి,దండు వెంకన్న మంద మదు,కొండంత్లల రవితేజఅభిలాష్, వంశి,చొప్పరి రాజేష్, మిట్టపల్లి లక్ష్మణ్, కొండబతుల క్రాంతి, కోండబతుల రవితేజ, మోరే రాజు కుమార్, బూస వంశి,బసాసురేష్, బుసా నాగరాజు, రాదారపు శివాజీ,రాధారపు రాజ దండు హరీష్,కనుక మల్లీ,వాకిటి శివ గణేష్, మేకల రాజేష్ గొల్లేపెల్లి శివ, గడ్డమీద శరత్,కమల్ రోహిత్, అవినాష్ రాకేష్, వినయ్ ,రాజు ,రాజశేఖర్, ఆకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, పార్టీ క్లస్టర్ భాద్యులు నల్లా మనోహర్ రెడ్డి, బండి ప్రవీణ్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ రాణా ప్రతాప్ రెడ్డి, వార్డు అధ్యక్షులు ,సభ్యులు, బోళ్ల స్వామి, పుల్లూరి స్వామి, మెడిద శ్రీను, యూత్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**బిఆర్ఎస్ తూర్పు ఎన్నికల రణరంగంలో మరో ముందడుగు**

**కార్పొరేటర్,ఎమ్మెల్యే అభ్యర్థి,జనసేన తూర్పు ఇంచార్జ్ బిఆర్ఎస్ లో చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్**




వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కారు జోరు కొనసాగుతూనే ఉంది ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ప్రచారంలో అందరికంటే ముందు వరుసలో ఉండి దూసుకుపోతున్నారు. ఎమ్మెల్యే నరేందర్, తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ కు మరింత బలం చేకుర్చే విదంగా వరంగల్ 42 వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేట ర్ గుండు చందన పూర్ణ చందర్,ఉద్యమ నాయకుడు,2009లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అచ్చ విద్యాసాగర్,పవన్ కళ్యాణ్ ఫాన్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జనసేన తూర్పు ఇంచార్జి తాళ్లపెల్లి బాలు గౌడ్ నేడు శాసనమండలి డిప్యూటీ చేర్మెన్,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ బండా ప్రకాష్,ఎమ్మెల్యే, తూర్పు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్,మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారి వెంట డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,ముఖ్య నాయకులు ఉన్నారు.

## అరూరి రమేష్‌కి వర్ధన్నపేట మున్సిపాలిటీ ముదిరాజ్ కులస్తుల మద్దతు



వాయిస్ టుడే వర్ధన్నపేట : వర్ధన్నపేట మున్సిపాలిటీ కి చెందిన ముదిరాజ్ కులస్తులు బి.అర్.ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ హన్మకొండలోని అరూరి రమేష్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూమ సుధాకర్ మత్స్యకార అధ్యక్షులు, ముదిరాజ్ కుల పెద్దలు నారెల్లి సుధాకర్, బొల్లు వెంకటయ్య, భూమా రమేష్,జట్టబోయిన వీరస్వామి, బోనాల వెంకన్న, బొల్లు శ్రీను, పెసరి ముత్తయ్య, నక్కరాజు, నారేలి లక్ష్మణ్, బోనాల హరీష్, పెసరి రమేష్, మట్టిపల్లి అనిల్, నారెల్లి ప్రభాకర్, భూమ శ్రీకాంత్, కొమ్ము రమేష్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లోకి చేరికలు



కొత్తపల్లి నవంబర్ 11(వాయిస్ టుడే) శనివారం రోజు కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ గౌడ్ , ఆధ్వర్యంలో బద్దిపల్లి గ్రామం నుండి 30 మంది బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులను గౌరవ మంత్రి గంగుల కమలాకర్ కండువ కప్పి బి ఆర్ ఎస్ పార్టీ లోనికి ఆహ్వానించినారు ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ చేస్తున్న అభివృద్ధి ని చూసి పార్టీలోనికి రావడం జరిగింది అని అన్నారు మంత్రి గంగుల మాట్లాడుతూ యువకులకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉండి అన్నివేళలా అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జీకే యూత్ అధ్యక్షుడు, వొళ్ళాల నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షుడు దావ సోమన్, కోశాధికారిఅల్లే నవీన్, పోలుదాసరి శరత్, గర్రెపెల్లి వినయ్ గౌడ్, మాసగోని సందీప్ గౌడ్, మురళి గౌడ్, పోలుదాసరి వంశీ,రాచమల్ల అరుణ్, కొమ్ము సాహిత్,రాచమల్ల విష్ణు, కూన అరవింద్,బన్నీ, కూన అజయ్, యువకులు నాయకులు పాల్గొన్నారు.




## జోరుగా సాగుతున్న దొంతి ప్రచారం అడుగడుగున జననిరాజనం

నర్సంపేట 11 నవంబర్ (వాయిస్ టుడే) నర్సంపేట రూరల్ మండలం లోని రాజుపేట,గార్లగడ్డ తండా, జంగాలపల్లి తండా, ముత్యాలమ్మ తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులవి బ్రోకర్ మాటలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి. కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో దడ మొదలైందిదొంగ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్న నాయకులకు గుణపాఠం చెప్పండి. గిరిజనులకు 12% రిజర్వేషన్ ఇస్తా అన్న మాటలేమైనాయి?గిరిజనులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీయే ఉంటుంది ఎల్లపుడూ పోడు భూములకు హక్కు పత్రాలు కల్పిస్తాం. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఈ దివాలకొరు ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు గిరిజనులకు 12% రిజర్వేషన్ కలిపిస్తా అని కేసిఆర్ సర్కార్ గిరిజనులను మోసం చేసింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వా డిసెంబర్ 3న ఎర్పడబోతున్నది ఏర్పడిన వెంటనే పోడు భూములకు, లవాని భూములకు హక్కు పత్రాలు కల్పించి అధుకుంటమన్నారు మరోమారు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవలని వస్తున్న ఈ బీఆర్ఎస్ నాయకునికి బుద్ధి చెప్పే విధంగా ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తు మీద వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు హస్తానిదే

**కాంగ్రెస్‌లో చేరిన తాజా మాజీ కార్పొరేటర్లు**

**అదే బాటలో మరికొంత మంది అధికార ప్రతిపక్షాల నేతలు**

**బిఆరెస్ బీజేపీ వ్యతిరేకతే కాంగ్రెస్ ను గెలిపిస్తుంది**

**కాంగ్రెస్ మాజీ మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు**

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో**



తెలంగాణాలో బిఆరెస్ బీజేపీ వ్యతిరేకతే రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వస్తుందని కాంగ్రెస్ మాజీ మంత్రి కొండా సురేఖ- మురలీధర్ రావు అన్నారు. శనివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కొండా దంపతుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు అధికార పార్టీకి చెందిన చెందిన తాజా, మాజీ కార్పొరేటర్లు, పలువురు పార్టీ కీలక నేతలు కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం కొండా దంపతులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆరెస్ పార్టీనుంచి రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజు, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్, బాసాని శీను, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బిల్ల పవన్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్, జన్ను ప్రసన్న, బ్లాక్ నాయకుడు గోరంటల రాజు, 23వ డివిజన్ ప్రెసిడెంట్ కొక్కుల సతీష్, తోట వేణు తదితరులు మరో 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం శుభ సూచకం అన్నారు. వరంగల్ తూర్పులో అభివృద్ధి ఎం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని కొండా దంపతులు చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. నిరుద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారం హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. వరంగల్ నగరం ఇప్పటినుండి చిన్న వర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారు వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత సమస్యను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరోగ్యారెంటీలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలకు లొంగకుండా ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, మాట్లడుతూ అనునిత్యం పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకులు కొండా దంపతులని కొండా సురేఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.



## కూనంనేని గెలుపుకోసం సమిష్టిగా శ్రమిద్దాం

**సిపిఎం, సిపిఐ నాయకులు కాసాని ఐలయ్య, ఎస్ కె సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా కూనంనేని సాంబశివరావు సేవలందించాలిసిన అవసరత ఏర్పడ్డాయని, గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో "బంధు" పథకాల ప్రచార ఆర్భాటాలు మినహా జరిగిన అభివృద్ధి శూన్యమని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. విద్యానగర్ కాలనీ, లెనిన్ నగరాలలో వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో నాయకులు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలన అంతం చేసేందుకు విపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. మోడీ, కేసీఆర్ అంతర్గత దోస్తు కట్టి మరోసారి దేశాన్ని, రాష్ట్రాన్ని దివాళా తీయించేందుకు కుట్ర చేస్తున్నాయని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ, ప్రజల సొమ్ముతో కట్టిన క్యాంపు కార్యాలయాన్ని పక్కనపెట్టి ఇండ్లలో క్యాంపు కార్యాలయంగా మార్చుకొని కష్టం చెప్పుకొనే పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు. 2009 ఎన్నికల ఫలితాలు పునరావృతం అయ్యే విధంగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిజెఎస్, ప్రజాపంథా శ్రేణులు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో సిపిఎం, సిపిఐ నాయకులు అన్నవరపు సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, భాగం మాధవరావు, కంచర్ల జమలయ్య, మహేశ్వరరావు, గెద్దాడి నగేష్, రామకృష్ణ, శ్యామ్, నాగరాజు, ఖదీర్, ఇర్ఫాన్ తదితరులు.

## రేగళ్ల ఏజెన్సీలో కూనంనేని విస్తృత ప్రచారం

**ఘన స్వాగతం పలికిన ఏజెన్సీ మహిళలు**

**గులాబీ దండును తరిమేద్దాం: సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల, మైలారం, బంగారు చెలక, గట్టుమల్ల, పరిసర ఏజెన్సీ గ్రామాల్లో కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిజెఎస్ శ్రేణులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల పొలిమేరల్లో మహిళలు, యూవకులు కూనంనేనికి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ఏజెన్సీలో చేసిని అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసి ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థించారు, ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనా సాగించారని, కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి మినహా చెప్పుకోదగిన అభివృద్ధి తాజా మాజీలకు లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పెదలను, అర్హులను తమ ఇండ్ల చుట్టూ తిప్పుకొని మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చగలిగే సత్తా వున్న కాంగ్రెసును అధికారంలోకి తెచ్చేందుకు, కొత్తగూడెంను అభివృద్ధి చేసుకునేందుకు కంకికొడవలి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, దయానంద్, పూనెం శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, వసంత రావు, లింగయ్య, మోహన్, సర్వాన్ రాజు, ప్రభు, కంటెం శేఖర్, జోగా రామయ్య, నరేష్ సుధాకర్, వెంకన్న, వరుస నర్సింహా రావు, శంకర్ కొర్సా వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కొమరం లలిత తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసింది నేనే

## టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూర్ 11 నవంబర్( వాయిస్ టుడే ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది నేనే అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని కంటయపాలెం, గుర్తూరు ఖానాపురం అమ్మాపురం, జీకే తండా, అచ్యుతాండ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రికి గ్రామాలలో డప్పు చప్పుళ్ళు కోలాటాలు బతుకమ్మలతో కుంకుమ దిద్ది ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా మంత్రి గ్రామంలోని వాడవాడల కలియ తిరుగుతూ పిల్లలను వృద్ధులను పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది నేనే అని అభివృద్ధి చేశాను కాబట్టే మళ్లీ ఓటు అడగడానికి వచ్చానని అన్నారు ముందుగా కంటయపాలెం గ్రామంలో ఈ గ్రామాన్ని సెంటిమెంటుతోనే మొదటగా ఈ ఊర్లో ప్రారంభించాను అని గ్రామంలో చెరువు ను సుందరంగా తీర్చిదిద్దాను అని అలాగే ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మించడంతోపాటు కంటాయపాలెం నుండి కస్నా తండా వరకు బిటి రోడ్డు రోడ్డుతో పాటు కుల సంఘాలకు దేవాలయాలకు నిధులు మంజూరు చేయించాను అని అన్నారు.

గత పాలకులు తట్టెడు మట్టి కూడా పోయే లేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థిగా వచ్చి పోవాల్సిందే అని అమెరికాలో గ్రీన్ కార్డు హోల్డర్ కాబట్టే ఇక్కడ శాశ్వతంగా ఉండే పరిస్థితి లేదు అని కరోనా సమయంలో ఏ ఒక్క పార్టీ నాయకుడు మిమ్మల్ని పట్టించుకోలేదు అని నేను నా సొంత ఖర్చులతో కోట్లు ఖర్చుపెట్టి నా ప్రాంత ప్రజలను బతికించుకున్న అని అన్నారు ఎన్నికల సమయంలో ఇప్పుడు వచ్చి ఏవేవో అబద్ధాలు మాయ మాటలు చెబుతున్నారు వాళ్ళందరికీ ఒకటే చెప్తున్నా దమ్ముంటే నాతో రండి పాలకుర్తి నియోజకవర్గం లో ఎక్కడ అభివృద్ధి జరగలేదు అని నిరూపించండి అని సవాల్ విసిరారు. అలాగే గుర్తూరు అమ్మాపురం గ్రామాలలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో నియోజకవర్గాన్ని నాలుగవ స్థానంలో నిలిపిన ఘనత తనదే అని 15 ఏళ్లుగా దయాకర్ రావు అంటే ఏమిటో మీ అందరికీ తెలుసు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మీటింగ్ లో కష్టపడి తీసుకొచ్చిన తెలంగాణ 10 సంవత్సరాల్లోనే రాష్ట్ర అభివృద్ధి 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ కంటే ఎంతో ఎక్కువ అభివృద్ధి చేసుకున్నామని అన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ దయాకర్ రావుకి మన దారి తెలుసు,మన తీరు తెలుసు,మన బ్రతుకు తెరువు తెలుసు, అలాగే 24 గంటలు మనకు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండే వ్యక్తి..అందుకే సరియైన ఆలోచన తోటి ఓటు విలువ తెలుసుకొని అభివృద్ధి చేసిన మీ దయన్న నే గెలిపించాలని కోరారు. గుర్తురు గ్రామానికి సుమారు 72 కోట్లతో అభివృద్ధి చేశాను అని గ్రామంలో బురద మయమైన రోడ్లు కరెంటు లేని ఇల్లు ఎండిపోయిన పొలాలు ఉండేవని ఇప్పుడు వాడ వాడలా సిసి రోడ్లు సెంట్రల్ లైటింగ్ పొలాలన్నీ పచ్చగా కలకలాడేటట్లు చేశాను అని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకులకు సొంత డబ్బులతో డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించి భద్రత కోసం ఇన్సూరెన్స్ చేపించాను అని కుల సంఘాల చేతివృత్తుల వారికి ఆర్థికంగా కష్టకాలంలో ఆదుకున్నాను అని ఇంకా పది సంవత్సరాల్లో చాలా అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుల్ను జడ్పిటిసి మంగళ పెల్లి శ్రీనివాస్, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పసుమర్తి సీతారాములు, ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్, పల్లె దేవమ్మ, సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, కడెం యాకయ్య, లింగాల వెంకటనారాయణ గౌడ్, ఈదులూరి వెంకన్న, బాలకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేటను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకుడు షణ్ముఖరాజన్

నర్సంపేట 11 నవంబర్ (వాయిస్ టుడే) శనివారం రోజున నర్సంపేట ఆర్వో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ పై ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గం ఆర్వో కె కృష్ణవేణి ఎన్నికల పరిశీలకునికి నవంబర్ 30న పోలింగ్ నిర్వహణకు తగు ఏర్పాట్లు పై సాధారణ పరిశీలనకు వివరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూం ను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణలో తీసుకున్న జాగ్రత్తల పైన సంబంధిత ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పైన సాధారణ ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూం భద్రత సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని వారు అన్నారు. వారి వెంట ఎసిపి తిరుమల, ఏ ఆర్వో లు విశ్వ ప్రసాద్,చెన్నారావు పెట్ ఏఆర్వో ఫణి కుమార్,దుగ్గొండి ఏ ఆర్వో రవి చంద్ర,ఖానాపూర్ ఏఆర్వో కిరణ్,నల్లబెల్లి ఏ ఆర్వో రాజేష్, నెక్కొండ ఏఆర్వో రాజ్ కుమార్ సిఐ లు కిషన్,రవీందర్ , తదితరులు పాల్గొన్నారు.



## సాధారణ పరిశీలకులు సమక్షంలో సూక్ష్మ పరిశిలకుల ర్యాండమైజేషన్...

కామారెడ్డి బ్యూరో నవంబర్11 వాయిస్ టుడే) ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సాధారణ పరిశీలకులు సమక్షంలో సూక్ష్మ పరిశిలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ శనివారం యెన్.ఐ. సి. సమావేశ మందిరంలో సాధారణ పరిశిలకులు ఛిఫంగ్ అర్థర్ వర్చ్యుయియో, జగదీశ్ పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. . జిల్లాలోని మూడు నియోజక వర్గాలతో పాటు బాన్సువాడలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు 126 మంది మైక్రో అబ్జర్వర్లు అవసరం కాగా 29 శాతం అధికంగా ర్యాండమైజేషన్ ద్వారా 164 మందిని ఎంపిక చేసి ఆయా నియోజక వర్గాలకు కేటాయించారు. అట్టి ఉత్తర్వులను సంబంధిత రిటర్నింగ్ అధికారుల ద్వారా అందజేస్తూ ఈ నెల 25 న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరిశీలకుల ద్వారా శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ తెలిపారు. రెండు లేదా అంతకు మించి పోలింగ్ కేంద్రాలు ఒకే ప్రాంగణంలో ఉన్న 126 లొకేషన్స్ క్లోని 285 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేలా చెక్ లిస్ట్ ప్రకారం మాక్ పోలింగ్, ఏర్పాట్లు, తదితర కార్యక్రమాలను సూక్ష్మ పరిశీలకులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు రాజారామ్, రఘునాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచార సన్నహక సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్11: బిజెపి-జనసేన ఉమ్మడి గ బలపరిచిన కొత్తగూడెం అభ్యర్థి లక్కినేని సురెందర్ రావు మరియు కొత్తగూడెం ఇంచార్జ్ వేముల కార్తిక్ గారు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ కేంద్ర పర్యవేక్షకులు గోకుల రవీందర కలిసి.ఉమ్మడి సమన్వయ కార్యచరణ, ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.కొత్తగూడెం జనసేన ముఖ్య నాయకులు.బిజెపి ముఖ్య నాయకులు పాల్గోనడం జరిగింది.

## రామలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు

**బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్**

**మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

జిన్నారం నవంబర్ 11(వాయిస్ టుడే ప్రతినిధి) మండల కేంద్రమైన జిన్నారంలో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న గూడెం మహిపాల్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించాలని సంక్షేమ పథకాలు వివరిస్తూ ఒకటో వార్డులో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రహ్మేంద్ర గౌడ్ లింగం శ్రీనివాస్ యాదవ్ గాండ్ల శ్రీనివాస్ మంద రమేష్ నీలం మోహన్ నిఖిల్ గౌడ్ మర్రి వెంకట్ రెడ్డి రాజగోని సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది.





## మాదిగ విశ్వరూప మహాసభలకు తరలిన బహుజన నాయకులు

### వర్గీకరణతోనే బహుజన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతాయి

### ముస్తాబాద్ మండల బహుజననాయకులు మల్లన్న

ముస్తాబాద్ నవంబర్.11 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం హైదరాబాద్ లో మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభలకు ముస్తాబాద్ మండల బహుజన నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు మల్లన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే బలహీన వర్గాలకు అందరికీ ముఖ్యంగా మాదిగ,59 పైగా ఉపకులాల కు రాజ్యాంగ ఫలాలు దక్కి అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.వర్గీకరణ జరగక పోవడంతో అన్ని రంగాలలో వెనకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ళ పోరాటం తో స్పందించిన కేంద్ర ప్రభుత్వం వర్గీ కరణ పై ప్రకటన చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహాసభలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథి గా హాజరవుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బహుజన నాయకులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా బహుజనులందరూ ఏకమై తమ న్యాయమైన హక్కులకై సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ఏది ఏమైనా వర్గీకరణ పై స్పష్టమైన ప్రకటన వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ముఖ్య నాయకులు జిల్లెల్ల దేవయ్య, సుంచు సుధాకర్, సుదర్శన్, విజయ్ న్యాయవాది వాతపు మౌళి తదితర నాయకులు బహిరంగ సభకు తరలి వెళ్లారు.



## బిఆర్ఎస్ ప్రచారంలో జోరు

ముస్తాబాద్ నవంబర్ .11 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి . బి ఆర్ఎస్. మ్యానిఫెస్టో విడుదల చేసి కల్వకుంట్ల తారరామారావు .భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసిన పోతుగల్ గ్రామ .బిఆర్ఎస్.పార్టీ ఇంచార్జ్ లు ఏ ఎం సి.చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ .మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య వారితో పాటు సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు .పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు .ఎంపీటీసీ కొండని బాలకిషన్ . మాజీ సర్పంచ్ ధ్యావతి పండరీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక బాల్ నర్స్ . బి ఆర్ఎస్.పార్టీ నాయకులు కోలాకృష్ణ, నాని బాలయ్య,గ్రామ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.



## హైదరాబాదుకు తరలిన కర్నే ఎమ్మార్పీఎస్ శ్రేణులు

మక్తల్ నవంబర్ 11 (వాయిస్ టుడే) మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి పిలుపు మేరకు నేడు శనివారం రోజున జరగబోయే విశ్వరూప మహా సభను విజయవంతం చేయడం కోసం. అదే విదంగా మాదిగల ఎ బి సి డి వర్గీకరణ బిల్లు ను ప్రస్తుత శీత కాల సమావేశలో బిల్లు ను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ. ఈ రోజు జరిగినటువంటి విశ్వరూప మహా సభ ను. లక్ష లాది మంది తో విజయవంతం చేయడము జరిగింది. ఇట్టి కార్యక్రమం లో . మక్తల్ మండల ఇంచార్జ్.హెచ్ వెంకటేష్ మాదిగ. సినియర్ నాయకులు. జీ. బాలప్ప. బి. అంజప్ప. టీ. వెంకట్. సురేష్. జి. బాలరామ్. పోర్ల రాజు. రంగప్ప. బి. లింగప్ప. జె. రాము. అవినాష్. మారుతీ.టీ. తాయప్ప. పాల్గొన్నారు.



## స్పీడ్ పెంచిన కాంగ్రెస్.. రోజురోజుకీ పెరుగుతున్న చేరికలు

చేవెళ్ల...నవంబర్ 11(వాయిస్ టుడే)యువత భవిష్యత్ కాంగ్రెస్ తోనే ఉందని, కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగి కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ లో చేరిన యువ నాయకులు వెంకన్నగూడ గ్రామానికి చెందిన కొండనోళ్ల రామ్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో చేవెళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి రామ్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ సమక్షంలో వెంకన్న గూడ గ్రామంలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని మండల కమిటీ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికల పర్వం

## గుర్తింపు లేక రగిలిపోతున్న ఉద్యమ తెలంగాణ నాయకులు





నర్సాపూర్ శివ్వంపేట నవంబర్ 11 వాయిస్ టుడే : ఎన్నికలకు ఇంకా సమయం ఉండడంతో ప్రజాక్షేత్రంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు మార్పు చెందుతుంది. తెలంగాణ ద్రోహులను టిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని వారికి పదవులు ఇవ్వడం మొదటి తప్పు, 2001 నుంచి ప్రస్తుతం వరకు పార్టీని నమ్ముకుని ఉన్న వారిని విస్మరించడం రెండవ తప్పు, తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల కుటుంబాలను పట్టించుకోకపోవడం మూడవ తప్పు. ఇవన్నీ ప్రస్తుత రాజకీయ వాతావరణం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారి ఉద్యమ కేడర్ ను కాంగ్రెస్ పార్టీలోకి చేరేలా ప్రోత్సహిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు ఎక్కువై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలమైన రాజకీయ పక్షంగా అవతరిస్తుంది. అన్ని రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి వలసలు పెరగడంతో ఆ పార్టీలో చేరికలు జోష్ స్పష్టంగా కనిపిస్తుంది. నర్సాపూర్ నియోజకవర్గంలో నిన్న మొన్నటి వరకు లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంజన్ కు ఈ ద్వితీయ శ్రేణి గులాబీ నాయకులు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతుండడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలమైన రాజకీయ శక్తిగా రూపాంతరం చెందుతుంది. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఉద్యమ నాయకులకు, కిందిస్థాయిలో క్రియాశీల సభ్యులను గులాబీ బాస్ కేసీఆర్ తగిన గుర్తింపు ఇవ్వకుండా, విస్మరించడం. ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమానికి సంబంధంలేని ( బీటీ ) బంగారు తెలంగాణ బ్యాచ్, రెడ్మెంట్ గాండ్లను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి, వారికీ జిల్లా పరిషత్ చైర్మన్లు, వివిధ స్థాయిల చైర్మన్ పదవులు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, అలాగే కిందిస్థాయిలో ఎంపీపీలు, జెడ్పిటిసిలు లాంటి పదవులన్నీ వారికే కట్టబెట్టారు. దీంతో తెలంగాణ ఉద్యమాన్ని నమ్ముకుని గులాబీ పార్టీ కోసం శ్రమించి, ఆస్తులను అమ్ముకొని, ఆర్థికంగా చితికిపోయిన ఉద్యమ తెలంగాణ బ్యాచ్ నాయకులు (ఓటీ ) పార్టీ అధినాయకత్వంపై రగిలిపోతున్నది. ఇటీవల కాలంలో నర్సాపూర్ నియోజక వర్గానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, చిలప్ చేడ్ మాజీ జడ్పిటిసి శేషాసాయి రెడ్డి, శివంపేట మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్ దంపతులు, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు పెద్దపెట్లోరి సుధీర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దగొట్టిముక్ల మాజీ సర్పంచ్ మన్నే నర్సింలు, కాంగ్రెస్ పార్టీలోకీ చేరిపోయారు. నాడు తెలంగాణ ఉద్యమాన్ని నర్సాపూర్ నియోజకవర్గంలో కింది స్థాయికి తీసుకువెళ్లడం లో విశేషంగా కృషిచేసిన మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన చింతల కర్ణాకర్ రెడ్డి కొంతకాలం పాటు టిఆర్ఎస్ పార్టీకి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేశారు. ఈ సమయంలోనే తాను ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే కింది స్థాయిలో పార్టీకి సరైన కేడర్ లేదని ఆయన గుర్తించి, నియోజకవర్గ వ్యాప్తంగా యువజన, విద్యార్థి, మహిళ, రైతు సంఘాలను ఏకం చేసి వారందరినీ టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి, నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీని ఒక తిరుగులేని రాజకీయ శక్తిగా తయారు చేశారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఉద్యమ కాలంలో కష్టపడుతున్న వారిని గుర్తించక పోవడంతో వారంతా ప్రస్తుతం ఆక్రోషంతో ఉన్నారు. గులాబీ పార్టీని దెబ్బతీయాలని ఏకైక లక్ష్యంతో ద్వితీయ శ్రేణి నేతలంతా కాంగ్రెస్ బాట పడుతున్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి చింతల కర్ణాకర్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరే కాకుండా మండల కేంద్రమైన శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా సుమారు 60 మంది తన అనుచర గణాలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రె సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## నీలం మధు సమక్షంలో బిఎస్పిలో చేరిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు

జిన్నారం నవంబర్ 11 (వాయిస్ టుడే) నీలం మధు ముదిరాజ్ సమక్షములో బి.ఎస్.పి పార్టీలోనికి మాదారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి అశోక్, లక్ష్మి పతి గూడెం మాజీ అధ్యక్షులు శ్యగా రవీందర్,దువ్వగుంట బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్,గడ్డపోతారం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అగ్రరం నాగేష్ వీరందరితో పాటు 100 మందితో పార్టీ లొ చేరడం జరిగింది,అని గొప్ప మనసుతో పార్టీ కండువా కప్పుకొని బి ఎస్ పి పార్టీలో చేరడం జరిగింది, అశోక్ రవీందర్ మాట్లాడుతూ నీలం మదన్న ముదిరాజ్ కు అన్యాయం జరిగింది అని అలాంటి నాయకుడు ఎమ్మెల్యే గా అయితే మన బ్రతుకులు మారుతాయి పార్టీలు మోసం చెయ్యొచ్చు కానీ ఓటర్లు మోసం చేయరు అని కూడా తెలియజేశారు ఇలాంటి నాయకుడు అవసరం కాబట్టి పార్టీలో చేరాము నీలం మధు ని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమం ఎన్ఎంఆర్ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్. జిల్లా పిషార్ సోసైటీ అధ్యక్షులు సుంకర బోయిన మహేష్.. భవాని అశోక్. అంబటి అంతయ్య మరియు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషన్ దాస్ పేట సింగిల్ విండో పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కిషన్ దాస్ పేట లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం లో ఓ రైతు కు చెందిన వడ్ల కుప్ప లో వడ్లు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు.అదే విధంగా బీహార్ నుండి వచ్చిన పలువురి హమాలీల సెల్ ఫోన్లు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు. రాత్రి పూట కరెంటు బల్బులు లేక ఇబ్బంది పడుతున్న రైతన్న.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రాత్రిపూట కాపలాదారుడిని ఏర్పాటు చేయాలని, అలాగే కరెంటు బల్బులను ఏర్పాటు చేయాలని కోరుతున్న అన్నదాతలు..దీనిపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే..



# యువత కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి హ్యాట్రిక్ సాధిద్దాం: పట్లోల్ల కార్తీక్ రెడ్డి

**కొత్త పాత భేదం లేకుండా సమన్వయంతో గులాబీ సర్కారును బలపరుద్దాం: కాలే యాదయ్య**

**ప్రతి యువతను ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం.**

**కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష**

**కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని పోవాలి**

**చేసిన అభివృద్ధి చాల ఉంది ప్రజలకు వివరించండి**

**కొత్త పాత భేదం లేకుండా సమన్వయంతో గులాబీ సర్కారును బలపరుద్దాం**



చేవెళ్ల..నవంబర్ 11(వాయిస్ టుడే)చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం మనీ గార్డెన్ లో జరిగిన యువ సమ్మేళనం లో పాల్గొన్న, చేవెళ్ల నియోజకవర్గ ఎన్నికల, ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎన్నికల ఇంచార్జీ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. బి ఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ పరంగా చెపట్టాల్సిన కార్యక్రమాలు,లీడర్లు కార్యకర్తల మధ్య సమన్వయంపై ఖులంకషంగా చర్చించి సలహాలు సూచనలు చేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గంలో అద్భుత ప్రగతి సాదించుకున్నాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి,సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవు కేవలం తెలంగాణలోనే ఉన్నాయి. ప్రతి గ్రామం లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి.అభివృద్ధి చేసాం...చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి కేసీఆర్ సంక్షేమంలో కాన్పు నుండి కాటి వరకు ఎదో రకంగా ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుస్తున్నాయి. ప్రతి లబ్ధిదారులను ఓటు అడగండి ప్రతి ఒక్కరినీ సంప్రదించండి కేసీఆర్ ప్రవేశ పెట్టిన అంత గొప్ప పథకాలను కార్యకర్తలుగా మనం ప్రజల్లోకి తీసుకొని పోయి వివరించాలి.ఓటు అభ్యర్థించా. గతపాలకులు అభివృద్ధి చేయడం చేతకాలేదు కానీ మనం చేసిన అభివృద్ధిని ఓర్వలేక బద్నాం చేయడానికి సోషల్ మీడియా వేదికగా ప్రయత్నాలు చేస్తున్నారు. వారి చర్యలను గట్టిగా తిప్పి కొట్టి వారికి తగిన గుణపాఠం చెప్పాలి. సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలనీ మనం గొప్పగా అభివృద్ధి చేసాం, నిఖార్సుగా మనం చేసిన అభివృద్ధి చెప్పుకోవాలి. రాబోవు రోజుల్లో ఉపాది కల్పన దిశగా సాగుతున్నాం,అది ప్రజలకు వివరించాలి. సంక్షేమ ఫలాలను ఎన్నికలు అవ్వగానే ప్రజలకు అందిస్తాం.ప్రజలకు అన్ని ఖులంకషంగా చెప్పాలి అన్నారు చేవెళ్ల బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యాదన్న ను, భారీ మెజార్టీ తో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ముఖ్యంగా యువతదే, ఎన్నికల్లో సోషల్ మీడియా, యువజన విభాగాలు కీలక పాత్ర పోషించాలి. ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా తిప్పి కొట్టాలి అనిన్నారు.

### తిరిగి రాష్ట్రంలో అధికారం బీ ఆర్ఎస్ పార్టీదే

బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికగా తెలియజేయాలి అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో పై బూతు స్థాయిలో చర్చ జరిగే విధంగా సోషల్ మీడియా విభాగం ప్రతి మండలంలో యువత పని చేయాలి అని అన్నారు. మరో సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి. చేవెళ్ళ గులాబీ జెండా ఎగరేద్దాం కష్టపడిన యువతకు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం,పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం అని అన్నారు.

# భూ కబ్జాలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం ఎదిరించిన వారిపైన అక్రమ కేసులు పెట్టడం తప్ప ధర్మపురికి చేసింది ఏమీ లేదు

## బి ఆర్ యస్ నాయకులపై పెద్ద ఎత్తున విరుచుకు పడ్డ కాంగ్రెస్ నాయకులు

**ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మద్దతుగా ధర్మపురి పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో.... 2009 నుండి ఇప్పటి వరకు ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసింది ఇదే 2018 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ గెలిచినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రపన్ని కావాలని ఓడగొట్టాడు 2015 లో జరిగిన గోదావరి పుష్కరాలు సందర్భంగా ధర్మపురి దేవస్థానానికి వచ్చిన నిధులను కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగించారు**



జగిత్యాల జిల్లా బ్యూరో /రాజేష్ బొంగురాల (నవంబర్ 11,23)వాయిస్ టుడే: తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రథసారథి అనుముల రేవంత్ రెడ్డి ,మాజీ మంత్రి- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు , కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు మాజీ ఎ ఐ సి సి డైరెక్టర్ ,మాజీ ఎంపీ వివేక్ వెంకట స్వామి,పార్లమెంట్ అబ్జర్వర్ మోహన్ జోషి ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మద్దతుగా ధర్మపురి పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ,జీవన్ రెడ్డి ,శ్రీధర్ బాబు ,వివేక్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారు కొలువుదీరిన ధర్మపురికి రావడం చాలా సంతోషంగా ఉందని,2009 నుండి ఇప్పటి వరకు ధర్మపురి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ భూ కబ్జాలు చేయడం,బెదిరింపులకు పాల్పడటం ఎదిరించిన వారిపైన అక్రమ కేసులు పెట్టడం తప్ప ధర్మపురికి చేసింది ఏమీ లేదని,2018 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ గెలిచినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రపన్ని కావాలని ఓడగొట్టాడని,2015 లో జరిగిన గోదావరి పుష్కరాలు సందర్భంగా ధర్మపురి దేవస్థానానికి వచ్చిన నిధులను కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగించారని,గోదావరి వరదల నుండి ధర్మపురి క్షేత్రాన్ని కాపాడడానికి కరకట్ట నిర్మాణం గాని,అధునాతన సదుపాయాలతో ఆసుపత్రి గాని, త్రాగడానికి శాశ్వత మంచినీటి సౌకర్యం గాని,ఒక స్మశాన వాటికను గాని ఎందుకు ఏర్పాటు చేయడం లేదో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలని,రోడ్డు వెడల్పు పేరుతో పేద వారి ఇళ్లను కూలగొట్టడం జరుగుతుందని,అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ధర్మపురి రెవెన్యూ డివిజన్ గా ఎందుకు ప్రకటించడం లేదని,ధర్మపురికి ఒక బస్ డిపో గాని,మహిళ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఎందుకు తీసుకురావడం లేదని,వెల్గటూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీనీ ఏర్పాటు చేయడానికి ప్రయత్నించి అక్కడి గ్రామ ప్రజలను పోలీసులతో కొట్టించి అక్రమంగా వారి పైన కేసులు పెట్టించారని,వెల్గటూర్ గుట్టల పైన ఆధారపడి జీవించే 4వేల ఒడ్డెర కుటుంబాలను కాళేశ్వరం లింక్ 2 పేరుతో బలవంతంగా అక్కడి నుండి వెళ్లగొట్టి వారిని రోడ్డున పడేసారని,కాంగ్రెస్ పార్టీ హయాంలో పేద వారి కోసం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందనీ,ధర్మపురి నియోజక వర్గంలో ఎంత మందికి డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించి ఇచ్చారో మంత్రి సమాధానం చెప్పాలని,ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేక ప్రజలు జగిత్యాల,కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే 2 లక్షల రుణమాఫీ,500కే సిలిడర్,ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,పెంచన్ 4 వేలకు పెంపు,వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ ని గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

ధర్మపురి నియోజకవర్గం నుండి ఒక్క అవకాశం ఇవ్వాలని గెలిచిన వెంటనే ధర్మపురికి శాశ్వత నీటి పరిష్కారం,ఒక బస్ డిపో,ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు,కళాశాల,మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం,నియోజక వర్గంలో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలకు పర్మినెట్ భవనాలు నిర్మింపజేయడం,అర్హులైన పేద వారికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వడం,ధర్మపురి దేవస్థానాన్ని స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా అభివృద్ధి చేయడం,అగన్వాడి,ఆశా వర్కర్ల,పారిశుధ్య కార్మికులు,సమగ్ర శిశు ఉద్యోగుల సమస్యలను,ఆర్టీసీ,రేషన్ డీలర్లు,మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్ఎంపీ డాక్టర్లు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఎవ్వరైనా ధర్మపురి అభివృద్ధి కోసం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



## చింతకుంట గ్రామంలో బిఆర్ఎస్ కొత్తపల్లి యూత్ అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం

కొత్తపల్లి చింతకుంట నవంబర్ 11(వాయిస్ టుడే) శనివారం రోజు చింతకుంట గ్రామంలో కొత్తపల్లి మండల బి ఆర్ ఎస్ యాత్ అధ్యక్షుడు జయప్రకాష్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో, పెరుమాండ్ల మహేష్, సన్నీ, అరుణ్, సాగర్, గౌతమ్, గ్రామ యువకులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేగా తనను గెలిపించండి: కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, వాయిస్ టుడే: రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆయన ఓటర్లను కోరారు. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ధన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కండ్లు మిరుమిట్లు గోలిపేలా నరకాసుర వధ కార్యక్రమం

**ఉర్సుగుట్ట కుడా మైదానంలో ఘనంగా నిర్వహణ**

**70అడుగుల భారీ విగ్రహం దహనం**



వరంగల్ 11నవంబర్ (వాయిస్ టుడే) దీపావళి పండుగ సందర్భంగా నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో శనివారం నాడు రాత్రి నిర్వహించిన 70 అడుగుల నరకాసుర విగ్రహానికి కార్యక్రమనీకి ముఖ్య అతిగా హాజరైన శాసన మండలి డిప్యుటీ చైర్మన్ బండ ప్రకాష్ నరకాసుర ప్రతిమ కు ఓత్తి అంటిచారు. అత్యంత శక్తివంతమైన బాణాసంచాతో కళ్ళు మిరిమీట్లు కొలిపే విద్యుత్ కాంతుల నడుమ రంగు రంగుల శబ్దలతో కండ్లు జిగేలు మానేలా మిర్మిట్లు గోలేపేలా నరకాసుర ప్రతిమను దహనం చేశారు అంతకు ముందు ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయడానికి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పురాతన కాలం నుంచి నరక చతుర్దశి జరుపుకున్న తరువాతనే దీపావళి నోములు నోచుకోవడం సంప్రదాయమని వేద పండితులు తెలియచేశారు. ఆ సందర్భంగానే భారతజాతి యావత్తు దీపావళి పండుగ చేసుకోవడం సనాతనచారంగా వస్తుంది. ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్, నంది పురస్కారం విజేతలు మరియు స్థానిక కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు అత్యంత వైభవంగా నిర్వహించారు సాయంత్రం 5 గంటలనుండే ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు ఉర్సు ప్రతాప్ నగర్ నుండి శ్రీకృష్ణ సత్యభామ వేషధారణలో స్థానిక కళాకారుల చెక్కభజనలతో మేళతాలాలతో పురవీధుల గుండా ఊరేగింపుతో రథం బయలుదేరారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ నన్నపునేని వాణి దేవి భద్రకాళి దేవస్థానం పూజారి శేషు అయ్యగారు, పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు విచ్చేశారు .

## పెట్టుబడిదారులకు ఓటు వేస్తే పేదల భూములు కబ్జా అవుతాయి జాగ్రత్త!

**ఒక్క గుంట, ఒక గజం కబ్జా కానివ్వను**

**బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిద్ధిరాములు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (వాయిస్ టుడే) కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఒక గుంట, ఒక గజం ను కబ్జా కానివ్వను అని బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగధా సిద్ధిరాములు అన్నారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పెట్టుబడిదారులకు మీరు ఓటు వేసినట్లయితే వాటిని తిరిగి సంపాదించుకునేందుకు ప్రభుత్వ భూములతో పాటు మీ భూములను కబ్జా చేసి అమ్ముకొని అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కామారెడ్డిలో ప్లాట్లను కబ్జా చేయడమే కాకుండా ఒక్కొక్క ప్లాటును ఇద్దరికి, ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు సైతం మీకు కనిపిస్తున్నాయన్నారు. ఈరోజు డబ్బులు ఇచ్చి మీ ఓటును కొట్టుకుంటున్నాడు రేపు ఆ డబ్బులను ఎలా సంపాదించుకోవాలని ఆలోచనలో అతను ఉంటాడు, నేను మిమ్ములను ప్రేమతో ఓటు ఆడుకుంటున్నాను, నేను గెలిస్తే ఆ ప్రేమను తిరిగి మీకు పంచె అవకాశం ఉంటుందనీ. నిజాయితీగా ఓటు వేస్తే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది, ఒక్కసారి మీరు ఆలోచించి ఓట్లు వేయాలి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్, రామేశ్వర్ పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ఇప్పటివరకు వ్యవసాయ భూములయితేనేమి, ఇండ్ల స్థలాల భూములయితే నేమి చాలా వరకు కబ్జకు గురి అవుతూ ఉన్నాయని అవి రాజకీయ నాయకుల అండదండతోనే జరుగుతున్నాయి అన్నారు. తాను గత 35 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం కొట్లాడుతున్ననీ, కార్మిక నాయకునిగా మీకు మాట ఇస్తున్నాను ఏ ఒక్క వ్యవసాయ భూమి గుంట కానీ, గ్రామాల, పట్టణం చివరిలో ఉన్న ప్రభుత్వ భూమి ఒక గజం కబ్జాకు గురికానివ్వనని దానికి నా ప్రాణమైన అడ్డువేసి అది పేద ప్రజలకు దక్కేలా చూసుకుంటానని మీకు హామీ ఇస్తున్నాను అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం లోని ఇండ్లు లేని పేద ప్రజలు ఉండకూడదనిదే నా ఉద్దేశం అని బిఎల్ఎఫ్ ప్రభుత్వం రాకున్నా, ప్రభుత్వ తో పోరాడి ప్రభుత్వ నిధులతో పేద ప్రజల కోసం ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాను అని అన్నారు. అధికారంలో లేకపోయినా ప్రభుత్వ భూములలో పేద ప్రజలకు గుడిసెలు వేసి వారికి భూములను ఇప్పించుతున్న వ్యక్తిగా మీకు తెలుసు అన్నారు. ఎన్నికలలో తనను గెలిపిస్తే ఏ గ్రామ పరిధిలో వ్యవసాయ భూములు ఉంటే ఆ గ్రామంలోని వ్యవసాయ భూమి లేని ప్రజలకు, గ్రామాలు, పల్లెలు, పట్టణాలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదవారికి ఇల్లు నిర్మించుకోవడానికి, స్థలం లేని పేద ప్రజలకు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చూస్తానన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను గెలిపించండి

**రెగ్జిన్ షాప్ ఓనర్స్ యూనియన్ బాధ్యులకు గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు**

కరీంనగర్ నవంబర్ 11(వాయిస్ టుడే)బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు దేశంలోనే సబండ వర్గాలకు ఆదర్శనీయంగా ఉన్నాయని మూడోసారి బిఆర్ఎస్ పార్టీని తెలంగాణలో గెలిపించాలని, నాలుగోసారి అభ్యర్థి గంగుల కమలాకర్ ను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ పట్టణ రెగ్జిన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ బాధ్యులు గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు 70 సంవత్సరాలు అందినటువంటి విద్యా ఉద్యోగ ఉపాధి రాయితీ రుణాల రంగాల్లో అన్ని వర్గాలతో సమానంగా తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ సీఎం కేసీఆర్ కృషితో న్యాయం జరిగిందని ఇది గ్రహించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తమ అధినేత తీసుకున్న నిర్ణయ ఆదేశానుసారం కలిసికట్టుగా కరీంనగర్లో గంగుల కమలాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేయాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. మీ అసోసియేషన్కు ఎంఐఎం బిఆర్ఎస్ పార్టీలు అండగా ఉంటాయని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావుల సహకారంతో కృషి చేస్తామని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, రిజ్వాన్, షేక్ గౌస్, జఫర్, అహ్మద్, హసన్, ముబీన్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.ం



## గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కరపత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 11: చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం ను గెలిపించాలని కోరుతూ బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచారంతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ ల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల ఉచిత విద్యుత్ ,రైతు భరోసా కింద ప్రతి ఏటా 15000 ,రైతు బరోసా కింద ఏటా పదిహేను వేయిల రూపాయలు, చేయూత పథకం 4000 రూపాయల తో పాటు పదిలక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, ఇల్లు లేని వారికి ఇట్టి స్థలం 5 లక్షల రూపాయలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం ,కళ్యాణ కానుక కింద ఒక లక్ష రూపాయలు తోపాటు తులం బంగారం పంపిణీ చేస్తుందని ఓటర్లకు తెలిపారు. మేడిపల్లి సత్యం ను గెలిపిస్తే చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి లో.ముందు ఉంటదని అన్నారు .నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేడిపల్లి సత్యం ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని ఎల్లేష్ యాదవ్, పిట్టల మోహన్, గుంటీ జలంధర్ ,మేరుపుల జలంధర్ ,నల్లగొండ శ్రీనివాస్, దూస జనార్ధన్ నక్క శ్రీకాంత్,పిట్టల సురేష్, పిట్టల అజయ్, అరవిందలు ఉన్నారు.



## లక్ష్మి నృసింహ ఆలయ అద్దాలమండపంలో లక్ష్మీసూక్తంతో, పురుషసూక్తంతో పూజలు

జగిత్యాల జిల్లా బ్యూరో (నవంబర్ 11,23)వాయిస్ టుడే :దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మొదటి రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మి నృసింహ ప్రధాన దేవాలయంలో గల అద్దాలమండపంలో లక్ష్మి పూజ కార్యక్రమాలు లక్ష్మీసూక్తంతో , పురుషసూక్తంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య , రెనవేషన్ కమిటి సభ్యులు అక్కనపల్లి సురేందర్ , వేముల నరేష్ , దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ , జూనియర్ అసిస్టెంట్ నిడిగొండ సత్యనారాయణ , వావిలాల తిరుపతి,అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్ , రాజగోపాల్ పాల్గొన్నారు .

## విష జ్వరంతో బాలుడి మృతి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం గుండన్నపల్లి గ్రామంలో విష జ్వరంతో బాలుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన అభినయ్ (14) గత 15 రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ, ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగ పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందాడు. అభినయ్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 12 నవంబరు, 2023

## వీరయ్య విజయానికి సతీమణి విస్తృత ప్రచారం !



భద్రాచలం, నవంబర్ 11 (వాయిస్ టుడే): భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కోరుతూ ఆయన సతీమణి పొదెం పద్మ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని 140,141,142 పోలింగ్ బూత్ ల పరిధి లో ఇంటింటికీ ప్రచారం చేసేరు. నిజాయితీ గా వీరయ్య ప్రజా సేవలో ఉన్నారని పద్మ పేర్కొన్నారు. ఆయనను తిరిగి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పందాల సరిత, మహిళా మైనారిటీ నాయకులు ఎస్కే వసీమా, ఎస్ కే హసీనా, మాధవి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 49 లక్షల 16 వేల 860 రూపాయల్లో, కోటి 4 లక్షల 16 వేల 860 రూపాయలు విడుదల

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నవంబర్ 11(వాయిస్ టుడే) తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 49 లక్షల 16 వేల 860 రూపాయల్లో సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి కోటి 4 లక్షల 16 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించ నందున 45 లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 116 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1295 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో తెలిపారు.




## కార్తిక మాసం వేళ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్: అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలలోని పంచారామ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఆదివారం, పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటాయని తెలిపారు. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.4 వేలు, సూపర్‌లగ్జరీ రూ.3200. దర్శనం, వసతి కోసం రూ.550 అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

తెలంగాణ: వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం, కార్తిక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి దర్శనం అనంతరం సోమవారం రాత్రికి నగరానికి చేరుకుంటాయన్నారు. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.2400, సూపర్‌లగ్జరీ రూ.1900, ఎక్స్‌ప్రెస్ రూ.1.

## దీపావళి శుభాకాంక్షలు చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంకఅల



(కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 11) జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వెలుగుల పండుగ అందరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చిన్నారులు బాణసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పెద్దల సమక్షంలో మాత్రమే తక్కువ శబ్దం వచ్చేవి, చిన్నారులకు ప్రమాదం వాటిల్లనివి మాత్రమే కాల్చాలని చెప్పారు. ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందపు వెలుగులు నింపాలని చెప్పారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

హుస్నాబాద్ నవంబర్ 11(వాయిస్ టుడే) హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి హుస్నాబాద్ మండలంలో 100 మంది యువకులు, భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్ గ్రామాల నుండి 150 మంది, అక్కన్నపేట మండలం వివిధ గ్రామాల నుండి 100 మంది యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రతిరోజు వివిధ పార్టీల నుండి యువకులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో అందరికీ సమున్నత స్థానం కల్పిస్తామని సతీష్ కుమార్ తెలిపారు.



## జిలుగుమాడులో తండ్రి గెలుపే లక్ష్యంగా తనయుడు ప్రచారం..

### మధిర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

మధిర, నవంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): జిలుగుమాడులో భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య గడప గడపకు ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ హస్తం గుర్తు పై ఓట్లు వేసి భట్టి విక్రమార్కని అత్యాధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారని తప్పకుండా అందరూ కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వెయ్యాలని కోరారు.. ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రచారం లో దూసుకుపోతున్న బొమ్మ శ్రీరామ్



హుస్నాబాద్ నవంబర్ 11( వాయిస్ టుడే ) హుస్నాబాద్ రూరల్ నాగారం, మాడదా, మహ్మదాపూర్, రాములపల్లి సైదాపూర్ మండల్ సర్వాయిపేట,శివరాంపల్లి,పెర్కపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన బీజేపీ అభ్యర్థి బొమ్మా శ్రీ రామ్ చక్రవర్తి ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన నిధులను ప్రజలకు వివరించడం జరిగింది. ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేస్తున్న అవినీతిని నిలదీయడం జరిగింది. బీఆర్ఎస్ కారణంగా హుస్నాబాద్ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించడం జరిగింది.

### ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఒక్కసారి గెలిపించండి...

## ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తా : బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఒక్కసారి గెలిపించండని ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తారని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులను నిండా ముంచారని,నీళ్ళు,నిధులు,నియామకాల అని చెప్పి ఏర్పాటు చేసుకున్న ఏ ఒక్క పని సహకారం కాలేదన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వని కేసీఆర్ తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులు కట్టబెట్టుకున్నారని ఆరోపించారు.మంగళవారం బొమ్మలరామారం మండలం చౌదరిపల్లి, మాచాన్ పల్లి, నాయకుని తాండ, కేకే తాండ, చికటిమామిడి,మర్యాల, పిలిగుంట్ల తండాలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దళిత సీఎం తో పాటు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి కెసిఆర్ ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మూడు లక్షలు ఇస్తామని చెవుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను చూసి సీఎం కేసీఆర్ కు భయం పుట్టుకుందని బీర్ల ఐలయ్య అన్నారు.

ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.గుండాల మండలం పెద్దపడిశాల గ్రామం నుండి, సుమారు 50 మంది,చౌదరిపల్లి గ్రామంలో యువకులు, మర్యాల గ్రామానికి చెందిన సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు ఈదులకంటి దయాకర్ రెడ్డి,తో పాటు సుమారు 80మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.



## పొన్నం కు అడుగడుగునా నీరాజనం

### దేశిని చిన మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం



హుస్నాబాద్ నవంబర్11(వాయిస్ టుడే )హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ శనివారం నియోజక వర్గంలోనీ అక్కన్న పేట్ మండలం కేశవా పూర్ శివాలయం లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పొన్నం ప్రభాకర్ దంపతులు తదుపరి హుస్నాబాద్ మండలం లో విస్తృతంగా ప్రచారం చేశారు. పొన్నం కు ప్రజలు అడుగడుగునా నీరాజనం పడుతున్నారు. హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండ, మిర్జాపూర్ , వంగ రామయ్యపల్లి, జిల్లెల గడ్డ, పోటారం ఎస్, మాలపల్లి, మడత, రాముల పల్లె, మహ్మదా పూర్, ఉమ్మాపూర్, నాగారం, గాంధీ నగర్, తోటపల్లి లో పొన్నం ప్రచార కార్యక్రమం నిర్వహించారు.దేశిని చిన మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిన మల్లయ్య వర్ధంతి సందర్భంగా చిగురు మామిడి మండలం బొమ్మనపల్లి లో మల్లయ్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించిన అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. దేశిని చిన మల్లయ్య ఈ ప్రాంతానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మల్లయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరాడంబరంగా జీవనం సాగించి సిపిఐ పార్టీ కి చిన్న మల్లయ్య విశిష్ట సేవలు అందించారని పొన్నం అన్నారు. దేశిని చిన్న మల్లయ్య మృతి చెందినప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ దగ్గరలో ఉన్నా కూడా అంత్యక్రియలకు హాజరు కాకపోవడమే కాక, కనీసం సంతాపం కూడా ప్రకటించలేదని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య పేరు మీదుగా ప్రభుత్వం ఒక పథకం ప్రవేశ పెట్టీ ఈ ప్రాంతానికి సేవలందించాల్సి ఉండేది అని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య వారసుడిగా తన ఆశయాలను కొనసాగిస్తానని పొన్నం అన్నారు.

## ఎమ్మెల్యే గా గెలిపిస్తే వలిగొండ మండలాన్ని హెచ్ ఎం డి ఎ పరిధిలోకి తెచ్చి అభివృద్ధి కి కృషి చేస్తా

### భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి ఎమ్మెల్యే గా ఒక్కసారి గెలిపిస్తే వలిగొండ మండలాన్ని హెచ్ ఎం డి ఎ పరిధిలోకి తెచ్చి అభివృద్ధి కి కృషి చేస్తానని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. భువనగిరి వలిగొండ మండలం వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, వేములకొండ, గురునాథ్పల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలొ భాగంగా భువనగిరి బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి, స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లలో పాల్గొని బి జె పి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించవలసిందిగా ఆయా గ్రామ ప్రజలను కోరారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే వలిగొండ మండలాన్ని హెచ్ ఎం డి ఎ పరిధిలోకి తెచ్చి అభివృద్ధి కి కృషి చేస్తానని, వలిగొండ ప్రాంత వాసులు మూసి కాలుష్యం తో అనేక రోగాలకు గురౌతున్న కూడా స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి పట్టించుకోలేదని, తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత మూసినదిని ప్రక్షాళన చేయిస్తానని, భువనగిరి లో ఇప్పటివరకు డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చెయ్యలేని అసమర్ధ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అని, తాను గెలిచిన కొన్ని నెలల్లోనే స్వంత నిధులతో డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయిస్తానని, భువనగిరి అసెంబ్లీ పరిధిలోనీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు ఐటి హబ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు, గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా కుల వృత్తులకు పనిముట్లు పంపిణీ చేశామని, నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ ఇప్పిస్తే 79 మంది కానిస్టేబుల్స్ గా ఎంపిక అయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైళ్ళా శేఖర్ రెడ్డిలు బెంగుళూర్ బ్రదర్స్ గా పేరుగాంచారని అటువంటి కాంగ్రెస్ కి ఓటు వేసిన బీ ఆర్ ఎస్ కే వేసినట్టు అవుతుందని, బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి బిసి ని ముఖ్యమంత్రి చేస్తానని కేంద్రం హామీ ఇచ్చిందని, బిజెపి ప్రభుత్వం లో ఉచిత విద్య వైద్యం అందిస్తుందని అన్నారు.



తనకు ఒక్క అవకాశం ఇచ్చి బిజెపి ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బి జె పి పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనంజయ,పోతంశెట్టి రవీందర్ సి ఎన్ రెడ్డి కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ,కో కన్వీనర్ రాచకొండ క్రిష్ణ,శక్తి కేంద్రం ఇంఛార్జి నర్సి రెడ్డి,పోలు నాగన్న, అభితేజ్ రెడ్డి, మహేశ్వర రెడ్డి,కొత్త రామచందర్,ఆయా గ్రామల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడిపల్లి సత్యమును గెలిపించాలని కోరుతూ నాయకుల ప్రచారం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 11: చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం ను గెలిపించాలని కోరుతూ బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచారంతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ ల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల ఉచిత విద్యుత్ ,రైతు భరోసా కింద ప్రతి ఏటా 15000 ,రైతు బరోసా కింద ఏటా పదిహేను వేయిల రూపాయలు, చేయూత పథకం 4000 రూపాయల తో పాటు పదిలక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, ఇల్లు లేని వారికి ఇట్టి స్థలం 5 లక్షల రూపాయలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం ,కళ్యాణ కానుక కింద ఒక లక్ష రూపాయలు తోపాటు తులం బంగారం పంపిణీ చేస్తుందని ఓటర్లకు తెలిపారు. మేడిపల్లి సత్యం ను గెలిపిస్తే చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి లో.ముందు ఉంటదని అన్నారు .నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేడిపల్లి సత్యం ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని ఎల్లేష్ యాదవ్, అరవింద్‌లు ఉన్నారు.